60th Year of Publication వజ్రోత్సవ సంవత్సరం

జమీన్ రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు

మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి

ESTD. 1930
Regd. No. H. NL. 18
సంపుటి: 60 సంచిక: 9
3-3-1989
నెల్లూరు
శుక్రవారం
12 పేజీలు రూ 1.50

తెలుగుదేశంలో మరొక సంక్షోభం!

పార్టీలోవుండే పోరాటానికి మాజీమంత్రుల నిర్ణయం?

తెలుగుదేశంపార్టీ మరొక పెద్దరాజకీయ సంక్షోభం దిశగా పయనిస్తూంది. నియంతృత్వపు పిడికిలితో తనపార్టీని, తనపార్టీ వారిని కదలకుండా బిగించి పట్టుకొనడానికి ముఖ్యమంత్రి ప్రయత్నం చేసే కొద్దీ, పార్టీలో లోలోపల ఉకఉకలు, గుసగుసలు కదలికలు అధికమైపోతున్నాయి.

గతనెలలో జరిగిన మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ పార్టీపై తనకున్న పట్టును ప్రపంచానికి వెల్లడిచేసిందన్న సంతృప్తితో వున్న సమయంలో, కాపక్రింద నీరులాగా వ్యాపిస్తున్న అసమ్మతివాదం ఎన్. టి. రామారావుకు చీకాకుకల్గిస్తున్నది. నిజానికి అసమ్మతులు, తిరుగుబాట్లు, సంక్షోభాలు ఎన్. టి. రామారావుకు కొత్తేమీకాదు. నాదెండ్ల, నల్లపరెడ్డి, ముద్రగడల వంటి వారు నిష్క్రమించినప్పుడల్లా తెలుగుదేశం పార్టీలో సంక్షోభాలు తలెత్తినాయి. కాని వాటిన్నింటినీ ఎన్టీఆర్ సమర్థవంతంగా ఎదుర్కొన్నాడు. ఇందులో ఆయన రాజనీతిజ్ఞత, చతురతకంటే ఎన్టీఆర్‌ను వదలుకుంటే తమకు భవిష్యత్తు వుండదన్న భయమే తెలుగుదేశంవారులను కట్టిపడేసిందన్నమాట వాస్తవం.

హైదరాబాదు వృత్తాంతం

అయితే ఇప్పుడు పరిస్థితి వేరుగావుంది. 31 మంది మంత్రులను అత్యంత నీచమైన పరిస్థితులలో, అవమానకరమైన రీతిలో పదవీభ్రష్టులను చేసిన తీరు చూసిన తర్వాత అందరిలోనూ ఒక విధమైన భయం ఏర్పడింది. మంత్రులకే ఈ గతి పట్టించినవాడు, రేపు టిక్కెట్ల పంపకంలో ఇంకెంత కఠినంగా వ్యవహరిస్తాడోనని ఎమ్మెల్యేలు హడలిపోతున్నారు. దానికి తగినట్లే రానున్న ఎన్నికలలో అభిమాన సంఘాల సభ్యులకే పదవులన్న వదంతులు విస్తృతంగా వ్యాప్తిలోకి వస్తున్నాయి. ఈ పరిస్థితిలో, ఏదోఒక రూపంగా ఎన్టీఆర్‌పై వత్తిడి తేవడమో, లేకుంటే వేరేదారి వెతుక్కోవడమో జరగకుంటే తమకు భవిష్యత్తు వుండదన్న భయాందోళన ఎమ్మెల్యేలలో వ్యక్తమౌతున్నది.

అయితే పిల్లి మెడలో గంట కట్టేవాడెవడన్నదే ప్రశ్న. మంత్రిత్వాల నుంచి ఉద్వాసనకు నిరసనగా పార్టీ పదవులను తృణీకరించిన కె. ఇ. కృష్ణమూర్తి, కుందూరు జానారెడ్డి, వసంతనాగేశ్వరరావుల వైపు అందరు ఎమ్మెల్యేలూ ఆశగాఎదురు చూస్తున్నారు. వసంత నాగేశ్వరరావు పార్టీ పదవిని తిరస్కరించినా, పార్టీ పెద్దలను ధిక్కరించే పరిస్థితిలోలేరు. తనకు రాజకీయాలేవద్దన్న వైరాగ్యంలో పడిపోయాడాయన. కుందూరు జానారెడ్డి కూడా ఇప్పటికిప్పుడు తీవ్రమైన నిర్ణయాలేవీ తీసుకునేధోరణిలోలేడు. తెలంగాణాలో ఆయనకు వ్యక్తిగతమైన పలుకుబడి, అనుచర వర్గం వున్నప్పటికీ, నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి అనుభవమే తనకూ ఎదురౌతుందని భయపడుతున్నాడు.

ఇక మిగిలింది కె. ఇ. కృష్ణమూర్తి ఒక్కడే. తనకు జరిగిన అవమానానికి ప్రతీకారం తీర్చుకోవాలన్న పట్టుదల ఆయనలో స్పష్టంగా కన్పిస్తున్నది. ప్రతిష్ఠ కోసం ప్రాణాలనుసైతం ఒడ్డి పోరాడే రాయలసీమ రాజకీయతత్వం ఆయనలో మూర్తీభవించి వుంది. అందువల్లే చంద్రబాబు నాయుడు వంటి ద్వితీయ శ్రేణి నాయకులు ఆయన్ను కాళ్ళు, గడ్డాలుపట్టుకుని బతిమలాడుతున్నారు.

కృష్ణమూర్తి కర్నూలు వెళ్ళిపోయారు. ఆయన అనుచరవర్గంకూడా తిరుగుబాటు తత్వంతోనే వున్నది. ఇంకొక ప్రక్క ప్రబల శత్రువైన విజయభాస్కరరెడ్డితో సంధి సంప్రదింపులు జరుగుతున్నాయి. 2 తేది ఉదయం కర్నూలు నుంచి తిరిగి రాగానే అనారోగ్యంతోవున్న స్పీకర్ శ్రీ నారాయణరావును ఆయనపరామర్శించాడు. ఈ వార్త తెలియగానే చంద్రబాబు ఆగమేఘాలమీద స్పీకర్ ఇంటికి వచ్చారు.

స్పీకర్ సైతం అలకలో వున్నాడు. తనపై గూఢచారి నిఘా పెట్టివున్నాడన్న అనుమానంతో ఆయన తన గన్‌మెన్‌లను సైతం వెనక్కు పంపివేశాడు. ఈ విషయంలో ఆయన చాలా మనస్తాపానికి గురైనట్లు కన్పడుతూంది. పాత్రికేయుల సమావేశంలోకూడా తన ఆగ్రహాన్ని వ్యక్తం చేశాడు.

అయితే ఒకదానివెంట ఒకటిగా ఇన్ని పరిణామాలు సంభవిస్తున్నప్పటికీ ముఖ్య మంత్రి మాత్రం నిమ్మకంగా వున్నారు. నాచారం స్టుడియోలో విశ్వామిత్ర సెట్టింగుల ఏర్పాటులోనే ఆయనకు సమయం చాలడంలేదు. కె ఇ కృష్ణమూర్తి వద్దిరా

—కొరవ 7 వ పేజీలో

స్పీకర్ ఆగ్రహం, కె.ఇ. కృష్ణమూర్తి ప్రతీకార వాంఛ, జానారెడ్డి అలుక, అసమ్మతీయులకు ఊపిరిపోశాయి! ఎమ్మెల్యేలసమీకరణకు సన్నాహాలు!

పార్టీగా కాంగ్రెసు పలుకుబడి తగ్గినా ప్రధానిగా రాజీవ్‌గాంధీకి ఎదురులేదు!

'ఇండియా టు డే' ఆంగ్లపత్రిక జరిపిన 'ఒపీనియన్ పోల్' వాస్తవమనుకుంటే, 1969 నాటి కాంగ్రెస్ చరిత్ర 1989 లో పునరావృతమయ్యే సూచనలు స్పష్టంగా కన్పిస్తున్నాయి. 1969 లో భారతదేశ రాజకీయరంగం ఒక పెద్దసవాల్‌ను ఎదుర్కొన్నది. కాంగ్రెస్‌పార్టీ అగ్రనాయకులందరూ ప్రధాని ఇందిరా గాంధీ నాయకత్వాన్ని సవాల్ చేశారు. ఆ నాటి పార్లమెంటు ఎన్నికలలో ఆమెకు లభించిన మెజారిటీ కేవలం 12 సీట్లు. మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, బీహార్, ఒరిస్సా, పంజాబ్, హర్యానాలలో ప్రాంతీయపార్టీలు అధికారంలోకివచ్చాయి. చరణ్‌సింగ్ వంటి దారిన్నా ఒక్కిన నాయకులు రాష్ట్రాలలో

'ఇండియాటుడే' ప్రజాభిప్రాయ సేకరణ ఫలితాలు అందరికీ ఆందోళనకర మే!

ఆవిర్భవించారు. రామరాజనారాయణ్, మొరార్జీదేశాయ్, నిజలింగప్ప వంటి హేమాహేమీలు పార్టీనుంచి నిష్క్రమించారు. 1972 మధ్యంతర ఎన్నికలవరకు ఇందిరా గాంధీ దేశ రాజకీయాలలో ఒంటరిపోరాటం జరిపి, విరవనితగా, కోట్లాది పేదప్రజా నీకానికి అమ్మగా పేరుపొందింది.

ఇప్పుడు ప్రధాని రాజీవ్‌గాంధీ కూడా దాదాపు అటువంటి రాజకీయ పరిణామాలనే ఎదుర్కొనే ప్రమాదం కన్పిస్తున్నది.

'ఇండియాటుడే' ప్రతిఆరునెలలకొకసారి దేశవ్యాప్తంగా రాజకీయ పరిస్థితులపై ఒక అంచనా పోలింగు నిర్వహిస్తున్నది. ఫిబ్రవరి, ఆగస్టు నెలలలో ఈ పోల్స్ జరుగుతాయి. దాదాపు దేశవ్యాప్తంగా 90 నియోజక వర్గాలలో 200 ప్రదేశాలను ఎంపిక చేసుకుని 10 వేల 929 మంది వివిధ వర్గాలకు చెందిన ఓటర్ల నుంచి అభిప్రాయాలు సేకరించారు.

ఫలితాలు విస్మయం గొల్పేవిగా వున్నాయి. ప్రజలలో ఏటేటికీ కాంగ్రెస్‌పార్టీ పలుకుబడి కోల్పోతున్న దేమోనన్పిస్తోంది; ఆ పార్టీకి 274 సీట్లకు మించి రాకపోవచ్చునని వీరి అభిప్రాయం. 1987 ఆగస్టులో మొదటి పోలింగులో 323 సీట్లు వస్తాయని అంచనా కట్టే. 1988 ఆగస్టుకు అది 297 అయింది; ఇప్పుడు మరొక 23 సీట్లు తగ్గాయి.

విచిత్రమైన విషయమేమిటంటే కాంగ్రెస్ పార్టీ పలుకుబడి తగ్గకొద్దీ, రాజీవ్ గాంధీ ప్రతిష్ఠ పెరుగుతున్నది. ప్రధానిగా ఆయన పనితీరుపట్ల 48 శాతం మంది ఎంతో సంతృప్తి ప్రకటించారు; 34 శాతం మంది ఫర్వాలేదన్నారు; 20 శాతం మంది మాత్రం పెదవి విరిచారు. జ్యోతిబసు, వి పి సింగ్, రామకృష్ణహెగ్డే వంటి నాయకుల ప్రక్కన రాజీవ్‌గాంధీని పెట్టి, ప్రధానిగా ఎవరుమేలనిఅడిగితే అందరూ ముక్తకంఠంతో రాజీవ్‌గాంధీయే వుండాలని చెప్పారు ఓటర్లు. వి పి సింగ్ కంటే రాజీవ్ మేలని 68 శాతం మంది తేల్చి చెప్పే. రాజీవ్ ముందు హెగ్డే ఎట్లా పనికి వస్తాడని 71 శాతం మంది ప్రశ్నించారు. జ్యోతిబసుకూ అదేపరిస్థితి! 1988 ఆగస్టు

- కాంగ్రెస్‌కు 270సీట్లు
- ఏ ప్రతిపక్షానికీ వంద సీట్లువచ్చేపరిస్థితిలేదు
- బి జె పి, సి పి ఎం కలపకుంటే నేషనల్ ఫ్రంట్ పట్టిదే!
- ప్రతిపక్షాలన్నీ కలిస్తే మెజారిటీ రావచ్చు

పోల్‌తో వి పి సింగ్ ను వరించినవారి సంఖ్య 37 అయితే, ఇప్పుడది 28 కి దిగజారింది. ఇంకా విశేషమైన విషయం. ఎప్పుడూ ప్రతిపక్షాలకే ఓటువేసే వారిలో కూడా వి పి సింగ్, హెగ్డే, బసుల కంటే గాంధీయే వుండాలని స్పష్టంగా తేల్చి చెప్పారు.

రాజీవ్‌గాంధి, వి పి సింగ్‌ల మధ్య వ్యక్తిగత విషయాలలో పోలిక పెట్టి ప్రశ్నలవర్షం కురిపిస్తేఅన్నివర్గాల ఓటర్లూ రాజీవ్‌గాంధినే వరించారు. వి పి సింగ్ కంటే రాజీవ్‌గాంధియే నిజాయితీ పరుడు, నీతిపరుడని 58 శాతం మంది అభిప్రాయపడితే, రాజీవ్ మంచి పరిపాలనాదక్షుడని 64 శాతం మంది తేల్చి చెప్పారు. వి పి సింగ్ కంటే రాజీవ్‌గాంధీయే పేదలపక్షపాతి అని 65 శాతం మంది స్పష్టంచేశారు.

▲ కాని ప్రతిపక్ష ప్రభుత్వంపై విశ్వాసంలేదు!

▲ వి. పి. సింగ్ హెగ్డేలకంటే ప్రధానిగా రాజీవే నయం!

▲ 1988లో కంటే రాజీవ్ పట్ల ప్రజాభిమానం ఎంతో పెరిగింది

పార్టీల విషయానికివస్తే ప్రతిపక్షం- బిజెపి, సిపిఐ, సిపిఎం లతో సహా కలిస్తే తప్ప-కాంగ్రెసును ఓడించడంఅసాధ్యమని ఒపీనియన్ పోల్‌లో స్పష్టమైంది. ప్రతిపక్షంలో చీలికవుంటే కాంగ్రెసుకు 274; బిజెపి, సిపిఎం లకు చెరి వందలోపే; నేషనల్ ఫ్రంట్‌కు 169 (జ.దే. 86, తెదేపా 30, జనతాదళ్ 88, అస్సాం గణపరిషత్ 10) సీట్లు గెల్చుకోవచ్చుని అంచనా! అంటే కాంగ్రెస్‌పార్టీకికేవలం 3సీట్ల మెజారిటీ లభిస్తుందన్నమాట.

అదే ప్రతిపక్షం సమైక్యమైతే మాత్రం వారికి 314 సీట్లు, కాంగ్రెసుకు 208 సీట్లు వస్తాయని 'ఇండియాటుడే' అంచనా కట్టింది.

ఇక్కడ చెప్పుకోదగిన విశేషమేమిటంటే ప్రతిపక్షం సమైక్యంగా పోటీచేస్తే గెలుస్తుందని చెప్పిన ప్రజలే, వారు ప్రధ

—తరువాత 12 పేజీలో

పినాకిని తీరం

గిరి నిజమైన ప్లేనా?

గిరులు, మూఢవిశ్వాసాలు మనుషుల లోని వివేకాన్ని, వివేచనాశక్తిని, ఆలోచనాపటిమను హేతుబద్ధమైన తర్కాన్ని నమ్మకేసి, ఆతన్ని గ్రుడ్డివాణ్ణిచేస్తాయి. బానిసను గావింపుకుంటాయి. మన గుడులు గోపురాలు, దేవుళ్ళు దేవతలు, స్వాములు సన్యాసులు ఇంకా రోజురోజుకు ఎక్కువ ప్రాభవాన్ని పొందుతున్నారంటే, వైభవాలను అనుభవిస్తున్నారంటే, తమపేర్లను చెలామణి చేసుకుంటున్నారంటే, కాకికి ఎంగిలిచేయికూడా విదిలించని పుణ్యాత్ములనుండి లక్షలకు లక్షలు ముడుపులు పిండుతున్నారంటే, చెంపలేయించి గుంజీళ్ళు తీయిస్తున్నారంటే, ప్రజల రక్తంలో కలిసిపోయిన ఈ అంధవిశ్వాసాలు, హృదయ దౌర్బల్య సూచకమైన గిరులే కారణం!

అనుకున్నపని సానుకూలమైతే గురి ఎక్కువవుతుంది, భక్తి ముదురుతుంది, మొక్కుబడుల మొత్తమూ పెరుగుతుంది. తమ నమ్మకానికి విఘాతం కలిగిందా, ఈ దేవుడిలో కూడా సత్యంపోయినట్లుంది అనుకొని పెడవిపిడుపుడు వచ్చేస్తుంది. తాత్కాలికంగావిముఖులవుతాడు. మళ్ళీ అవకాశంవచ్చిమనసులో మొక్కుకొని, అపని అనుకూలమైతే ఆ వ్యక్తిలో ఆ దేవుడిపట్ల పునః భక్తి విశ్వాసాలు ద్విగుణీకృతమవుతాయి. తమలో ఏదో దోషం వున్న కారణంగా మొదటిసారి అనుకున్నపని కాలేదని, అంతేకాని దేవుడికి తమపట్ల ఆదరం లేక కాదని తమలో తాము సమాధానపడతాడు, సంతృప్తి చెందుతాడు. పరమభక్తుడైన శ్రీ నీలం సంజీవరెడ్డిగారిలో ఏడుకొండలవాని పట్ల విముఖతలు అలకలు పొడసూపిన సందర్భాలున్నాయి. కాంగ్రెస్ చీలికకు ముందు-1969లో-కాంగ్రెస్ జంగుకూడ సమావేశంలో రాష్ట్రపతిఅభ్యర్థిత్వానికి సంజీవరెడ్డిగారిని నిర్ణయించడం జరిగింది. ఆ వార్తవిన్న సంజీవరెడ్డిగారు వున్నపళంగా వెంకటేశ్వరునికి ధన్యవాదాలు చెప్పడానికి తిరుపతికి బయలుదేరారు. మార్గమధ్యంలో కాబోలు తనపేరు ప్రతిపాదించిన ఇందిరా గాంధీ అంతరాత్మ ప్రబోధపు సిద్ధాంతంతో గిరిగారిని తనసొంత అభ్యర్థిగా ప్రకటించింది; తాను ఓడారు, గిరి గెలిచారు. సంబరంతో థ్యాంక్సు చెప్పదలచుకున్న వెంకటేశ్వరస్వామిమీద ఆయనకు విముఖత కల్గింది, విరక్తి కలిగింది. ధన్యవాదాల బదులు నాలుగుచీవాట్లుపెట్టి వెనుదిరిగినట్లు జ్ఞాపకం. ఆ సంజీవరెడ్డిగారే మరలా రాష్ట్రపతి అయినపుడు ఆ ఏడుకొండలవాణ్ణే సేవించారు. మరలా ఇటీవల ఎన్టీరామారావు పుణ్యాన స్వామి దర్శనానికి పోయిన తనకు అవమానం జరిగిందని శాపనార్థాలు పెట్టివచ్చారు. ఈ విధంగా దేవుళ్ళు దేవతలమీద భక్తివిశ్వాసాలు తమ స్వప్రయోజనాలమీద ఆధారపడి వుంటాయి. అనుకున్నది జరిగితే గురి ఏర్పడుతుంది; జరక్కుంటే గురుత్వం పోతుంది!

అనంవారిలో గతసంవత్సరం హఠాత్తుగా ఒక గిరి ఏర్పడింది. పులిగాడికంటే గిటగాడు భయంకరుడుగదా ఏ.సి. సుబ్బారెడ్డిగారు మరణించిన కొన్నిసంవత్సరాల పాటు వాళ్ళు అయనవర్ధంతిని ఆడంబరంగా జరిపారు. అప్పుడు వారి లోగిళ్లో అధికారం తిష్ఠవేసివున్దేందికాబట్టి, పెద్ద పెద్ద నాయకులను పిల్చుకొనివచ్చి వేడుకగా జరిపారు. తర్వాత ఎందువల్లనో మానేశారు. అధికారం పోయింది; అధికృత తరిగింది; ఎంతశ్రమపడినా, ఎన్నికష్టాలకు గురిఅయినా కాలం కలిసిరాలేదు; నాయకుడికి తమమీద విశ్వాసం ఏర్పడలేదు; అపవాదులు, అభియోగాలు, ఆశాభంగాలు, అవమానాలుతప్ప ఆదుగు ముందుకు జరగలేదు. మునిసిపాలిటీ రాలేదు; సెంట్రలబ్యాంకు దక్కలేదు; మంత్రిత్వమూ ఎండమావి అయిపోయింది. అందుకు విసిగివేసారిపోయారు. ఈవిసుగు నుండి పుట్టుకొచ్చిందో, లేక ఎవరైనా గిరి కలిగించారో తెలియదుగాని, ఏకారణం చేతనైతే 'ఇంవేలుపు' వర్ధంతి జరపడం మానివేశారో, అప్పటినుండి రాజకీయంగా తమకు శనిపట్టుకున్నదనేఅనుమానం ఆనంవారిలో బొరలసింది. దానితో ఈ సంవత్సరం

—తరువాత 8 వ పేజీలో

జమాఖర్చులు

మూడు బడ్జెట్లు

వారంరోజుల వ్యవధిలో-ఫిబ్రవరి 24, మార్చి 1 తేదీ మధ్య-మూడు బడ్జెట్లు వెలువడ్డాయి. రాష్ట్ర బడ్జెటు, రైల్వే బడ్జెటు, కేంద్ర ప్రభుత్వ బడ్జెటు. ఎన్నికల సంవత్సరం కాబట్టి ఇటు కాంగ్రెసు, అటు కాంగ్రెసేతరపక్షాలు ఎలక్షన్ బడ్జెట్లని పరస్పరం వ్యాఖ్యానించు కుంటున్నాయి. అది సహజం!

ఈ సంవత్సరం మూడు బడ్జెట్లూ సుప్రసన్నంగా వుండడం విశేషం. అంటే సామాన్య ప్రజలను కాస్త కరుణించాయన్న మాట. ఎన్నికల దృష్టిలో పెట్టుకొనిగాని, మరిదేనివల్లగాని వారినెత్తిన పన్నుల బండ పడవేయకుండడం ఒకవిధంగా సంతోషించదగినవిషయమే!

ఆంధ్రప్రదేశ్‌ది లోటుబడ్జెటు; 290 కోట్ల 39 లక్షలు లోటు. కాని కొత్తపన్నుల ప్రస్తావనలేదు. ఇప్పుడే బడ్జెట్ల తీరవేరు. పూర్వం పన్నులు వేయదలచుకుంటే అవి బడ్జెట్లోనే ఒకభాగమయ్యేవి. ఇప్పుడు బడ్జెట్లో పన్నులుండవు. కాని సభ్దింపులంటా బడ్జెట్‌కుముందో వెనుకో జరిగిపోతున్నాయి. అందువల్లనే బడ్జెట్లో కొత్తపన్నులులేవంటే సంతోషంలేదు.-ముందున్న ముసళ్ళపండగకోసం ఎదురుచూపులతప్ప! అభివృద్ధి అంటే అన్నగారిఅవగాహనవేరు. కిలో రెండురూపాయల బియ్యం, వస్త్రదానపథకాలు ఆయనదృష్టిలో అభివృద్ధిక్రిందలెక్క. కాని అవి పేదవారినిచిరస్థాయిగా పేదవారుగానే వుంచదమనేవాస్తవాన్ని ఆయనగ్రహించరు. అందువల్లనే ఇర్రిగేషను, విద్యుచ్ఛక్తిఇతరపద్దులకంటే సాంఘిక సంక్షేమం పేరుతో వున్నపద్దుదే పెద్దభాగం. ఈ ఐదేళ్ళలోనే విద్యుచ్ఛక్తి విషయంలో అడుగునపడిపోయాం. జనవరిలోనే కోత దౌర్భాగ్యస్థితికి దిగజారాము. పర్యవసానంగా పరిశ్రమలు, వ్యవసాయోత్పత్తులుకూడా క్షీణించి రామారావు గద్దెదిగేలోగా రాష్ట్రం అన్నిరంగాలలో దివాలా తీసితీరుతుంది!

రైల్వే బడ్జెటులో ప్రయాణీకుల చార్జీలు పెంచనందుకు మంత్రి మాధవరావుసింధియా అభినందనీయుడే. కాని కొన్ని నిత్యజీవితావసరవస్తువులను మినహాయించినా, రవాణాచార్జీలు పదకొండుశాతం పెంచినందువల్ల దానిభారం సామాన్యునిమీద కూడా పడక తప్పదు. ఆదీకాక 678కోట్లరూపాయలు అదనపు అదాయం వస్తుంది, అందులో 805 కోట్లు డివిడెండుక్రింద ప్రభుత్వ ఖాతాకు జమకట్టగా నికరంగా మిగిలేది 140 కోట్లు మాత్రమే. ఈ మొత్తం ప్రయాణీకుల సౌకర్యాలను పెంచడానికి, సిబ్బంది సంక్షేమకార్యక్రమాలకు, ఇతర అభివృద్ధిపథకాలకు ఏమూలకొస్తుంది? రైలుచార్జీలు పెరగలేదనే సంతోషంతప్ప, రోజురోజుకు పెరిగిపోతున్న ప్రమాదాలమాటఏమిటి?

ఇక కేంద్రబడ్జెటుకు సంబంధించి కొత్తపన్నులద్వారా 1287 కోట్లు రాబడివచ్చినా, మొత్తం లోటుమాత్రం తక్కువకాదు- 7887 కోట్ల రూపాయలు! ఆర్థికమంత్రి ఎంత ఓదార్పుమాటలు చెప్పినా ద్రవ్యోల్బణపు దుష్ప్రభావం ఎక్కువగావుండదా అనే భయసందేహాలు కలుగుతున్నాయి. దీన్ని ఎలక్షన్‌బడ్జెటు అంటున్నారు; అందే సామాన్యులమీద భారంమోపని బడ్జెటు అనిభావం. కాని మధ్యతరగతి వారిపట్ల కాఠిన్యంవహించినబడ్జెటు అనికూడా చెప్పుకోవడం సముచితం. నిరుపేద కుటుంబాలలో ఒకరికి వుపాధికల్పించడం, గృహవసతులు, 18-25 వేలమధ్య ఆదాయంగల వర్గాలకు అదాయపుపన్ను తగ్గింపు వంటిపథకాలు,వెసలుబాటులు ప్రశంసనీయమే.మత్తుపదార్థాలు, విమానయానాలు, మారుతీకార్లవంటి వాటిమీద పన్నులు పెంచడంవల్ల బాధపడాల్సిన అవసరంలేదు. అధిక ఆదాయంగలవారిమీద అధికంగా పన్నులువిధించడంవల్లకూడా ఇబ్బందిలేదు. కాని దేశమంతా రిలేస్టేషన్ల పెంచుకుంటూపోతూ టి.వి. లు మధ్యతరగతివారికి సైతం అందుబాటు కాకుండాచేయడం అర్థంలేని చర్యకాదా? గిరిజనుడి గుడిసెలో కూడా వుండే రేడియోను ప్రియంచేయడం ఏమిన్యాయం? స్వాతంత్ర్యదిన పెరగడం వుద్యోగులవంటి పరిమితాదాయ వర్గాలవారిని శిక్షించడంకాదా? సిగరెట్లు ఆరోగ్యానికి చెరుపే; కాని ఈనాడు పేదవాడుకూడా నిత్యం వుపయోగించే వస్తువుకాదా అది? ఇనుముధర ఇప్పటికే ఆకాశాన్నంటుతున్నది. దానిమీద మరీ పన్ను పెంచితే మధ్యతరగతివాడు ఇల్లు కట్టుకోవడం ఎట్లాసాధ్యం? గంటచూచిచెప్పలేని నిరక్షరాస్యుడికి కూడా గడియారం ఈనాడు వాస్తవం. దాన్ని వారికి భారంగావించడం ఏమిటి న్యాయం?

కేంద్ర బడ్జెటు పేదల పక్షపాతిగా వుండవచ్చు. కాని మధ్యతరగతివారిపట్ల ఇంతకఠినంగావ్యవహరించడం ఎన్నికలదృష్ట్యా అయినా అధికారపార్టీకి ఎంతవరకు ప్రయోజనకారో ప్రభువులకే తెలియాలి!



9-3-1939

23 పేజీల ఆనా

గాంధీజీపై డిసిప్లినరి చర్య

వర్కింగ్‌కమిటీవారి అనుమతిలేనిదే రాజకోట, జయపూరు సంస్థానాల్లో సత్యాగ్రహం ప్రవేశపెట్టినందుకు గాంధీజీ, పటేల్, బజాజ్ గారలపై డిసిప్లినరి అక్షన్ తీసుకోవాలని ఆ॥ భా॥ కాంగ్రెస్ కమిటీలో ఒక తీర్మానాన్ని కేదర్‌నాథ్ సైగాల్ గారు ప్రతిపాదిస్తారట.

• • •

వర్కింగ్‌కమిటీ సభ్యులు 12 మంది జాయింటుగా వంపిన రాజీనామాను కాంగ్రెసు అధ్యక్షులు బోసుబాబు అంగీకరించినటుల 26 తేదీ బోసు జవాబు పంపారు.

జవహర్‌లాలు రాజీనామా బోసుకు 27 తేదీవరకు చేరలేదనీ, ఆయన అభిప్రాయాలు ఏమిటో తనకు తెలుపమని బోసు నెహ్రూకు వ్రాశారు.

• • •

బోసుపై అభిశంసన కాంగ్రెస్ కమిటీవారికి విశ్వాసములేదని ఒక తీర్మానాన్ని కలకత్తాకు చెందిన మిశ్రగారు ప్రతిపాదించెదనని నోటీసుయిచ్చియున్నారు.

• • •

కొత్తవర్కింగ్ కమిటీలో ఎస్. శ్రీనివాసయ్యంగార్, జయప్రకాశ్ నారాయణ్, ఆచార్య నరేంద్రదేవ్, యం. ఎస్. అనేగారలు ఎన్నుకొనబడుదురని తెలియుచున్నది.

నెల్లూరుముచ్చట్లు

16 తేది కనిగిరిలో జరిగిన జిల్లా బోర్డు మీటింగ్ విషయంలో పార్టీ మీటింగు జరగనిదే బోర్డు మీటింగు జరపకూడదు నిల్పమని అర్జంటు టెలిగ్రాం చేశారట బొమ్మా శేషయ్య. అసలు పార్టీ మీటింగు జరిగిన విషయమే శేషురెడ్డి గారికి తెలిసినట్టులేదు.

ఈ విషయమై బోర్డు ప్రెసిడెంటు మీద చర్య పుచ్చుకోమని రాష్ట్ర కాంగ్రెస్ సంఘ లోకల్‌బోర్డు ఉపాధ్యక్షుడు జనరల్ కళావెంకట్రావు పంతులు ఎం.ఎల్.ఎ. గారికి వ్రాయగా అప్పటికే డిక్రమతీరిన వ్యవహారంతో అధిక ప్రసంగంగా యింటర్‌ఫియర్ కావద్దని మందలించారట బొమ్మారెడ్డిగారిని.

ఇకపైనా అలాటి అవసరప్రకటనలు చేయకుండా ప్రెసిడెంటుచేత ప్రతిజ్ఞ తీయించారని భోగట్టా.

50 ఏళ్ల క్రితం ఈ వారం

శివరామయ్య రాజీనామా

బి. వి. శివరామయ్యపంతులుగారు నెల్లూరు మునిసిపల్ సభ్యత్వానికి రాజీనామా యిచ్చారని తెలుస్తున్నది. పార్టీసభ్యుల్లోనే అసంతృప్తి వున్నట్లు వినికిడి.

నెల్లూరు కొత్తజబ్బులు

నెల్లూరుటౌనులో:- సెరిబ్రోస్పైనల్ మెనింజైటిస్ అనే జ్వరం మద్రాసు, కలకత్తా పట్టణాల్లో కొత్తగా వ్యాపించి ఉపద్రవకారిణియై ఆకస్మికమరణాలు కల్గిస్తున్నది.

నెల్లూరుటౌను ఆదాలిపేట రత్నం వెంకటనరసింహగారి కుమార్తె వెంకట నర్సమ్మ అను 10 సంవత్సరాల అమ్మాయికి గత 23 తేదీ యీవ్యాధి కనిపించినది. వెంటనే పెద్దాస్పత్రికి తెచ్చారు. జిల్లా డాక్టరు గణపతయ్యరు బాలా శ్రద్ధగా చికిత్సచేశారు. కాని దురదృష్టవశమున ఆమె 26 తేది రాత్రి ఆసుపత్రిలోనే మరణించింది.

పసిపిల్లల మనసులలో కుటుంబ నియంత్రణ ప్రచారపు విషబీజాలు!

కుటుంబనియంత్రణ ప్రచారం రాను రాను మరీ దుర్భరమైపోతున్నది. ఈమధ్య కొంతమంది చదువుకొనే పసిపిల్లలు తెల్లని బెలూన్లతో ఆడుకోవడం గమనించాను. వారిని పరిశీలిస్తే ప్రతివారివద్దగర నిరోధ్ ప్యాకెట్లు బయటపడ్డాయి. అసలు అలాంటివి పిల్లలకు అందుబాటులో వుంచడమే హీనమైన విషయం. పైగా వాటిని బెలూన్లని నామకరణంచేసి బాహాటంగా పసిపిల్లలకు అంగళ్లలో అమ్మడం మరీ దారుణమైన విషయం. ఈ ప్యాకెట్లపైన వేసినబొమ్మలు ఆ పసిపిల్లల భవిష్యత్తుపై ఎంతటి విష ప్రభావాన్ని చూపిస్తాయో మనం ఊహించుకోవచ్చు.



టి. వి లలో, సినిమాలలో ఈ ప్రకటనలను చూచిచూచి విసిగిపోయిన మహిళలకు చివరకు వీధుల్లోకూడా కలదిండుకునే పరిస్థితి ఏర్పడుతూంది. ఎంతో గోప్యంగా, ఎంతో పవిత్రంగావుండే మన సంస్కృతి నీచంగా బజారుకీడ్వబడుతూంది. సంతానాన్ని కమపుచేయాలని ప్రజలకుచెప్పాల్సిందే.దీన్ని వరూకాదనరు. కాని ప్రచారానికి ఇంతకుమించి మార్గాలు లేవా? అసలు ఇలాంటి వస్తువులను ఫ్రీగా పంపిణీచేసే వాళ్ళకు అమ్మడమేమిటి? పసిపిల్లలు వీటిప్రభావంవల్ల ఎంత నీచస్థితికి దిగజారిపోతారో ప్రభుత్వమేఆలోచించాలి. వీటి అమ్మకంమీద ఆంక్షలు విధించి, ఎవరికంటే వారికి అమ్మకుండా, విచ్చలవిడిగా ఫ్రీగా దొరకకుండా నిరోధించాలి.

నెల్లూరు — ఒక మహిళ.

జీతాలకునోచుకోని గ్రంథాలయ సిబ్బంది

జనవరినెలనుండి శాఖాగ్రంథాలయాల్లో పనిచేసే సిబ్బందికి ఇంతవరకు జీతాలు ఇవ్వలేదు. ఫిబ్రవరినెలముగిసినా ఇంకా రావటం తెలియడంలేదు. పైనుంచి రావలసిన నిధులు రావడంలేదంటున్నారు ఛైర్మన్‌గారు. రెండు నెలలకుపైగా జీతాలు లేకపోవడంతో ఉద్యోగులు నానా అవస్థలుపడుతున్నారు. సిబ్బందికి జీతాలు లేకపోవడమేకాదు, కొన్ని గ్రంథాలయాల్లో పుస్తకాలు, ఫర్నిచర్‌కూడా వుండడంలేదు. అందువల్ల పాఠకులు క్రిందకూర్చుని చదువుకోవాల్సివస్తూంది. ఊరికో గ్రంథాలయముంటుంటూ గ్రంథాలయాలు ఎక్కువ లేకారేకాని, సరియైన వసతులు కల్పించ

—కొరవ 12వ పేజీలో

• అశ్రుతర్పణం •



జననం : 11-9-1966 మరణం : 29-2-88

చిన్నవాడైనా అందరిచేత మంచనిపించుకొని, అకాలంగా మృత్యువాతబడి మాకు దూరమైన

మా చిన్ని

పెనుబల్లి గిరిధర్

స్వర్గస్థుడై 28-2-89 కి సంవత్సరం నిండింది. వారి పవిత్రాత్మకు దైవసన్నిధిలో చిరశాంతి కలగాలని ప్రార్థిస్తూ, అశ్రుతర్పణం అర్పిస్తున్నాము.

నిన్ను మరువలేని

పెనుబల్లి శ్రీనివాసులు, M.R.O. మాతల్లి వసుంధర

తల్లిదండ్రులు

జితేంద్ర, చక్రధర్-అన్నలు

సుమతీ-మల్లికార్జున్-అక్క, బావ

ఆక్రమిస్తే అడిగేవాడేడి?

సింహపురి కోట ఘనత కథ చూడదలంగా ఆశ్చర్యపడేవారికి మరి చెడు ఛాయా చిత్రాలివి: నెల్లూరు టౌనులో రోడ్లు ఆక్రమణలనేవి అత్యంత సాధారణ దృశ్యాలు. ముత్తుకూరు రోడ్డులో పెద్దాసుపత్రి ఆఫీసు ముందు, నెల్లూరు సెంట్రల్ స్కూలు వరకు కొన్నివందల గజాలపాటు నగరం రోడ్లను ఆక్రమించుకుంటున్నా పట్టించుకునే నాయకులు, అధికార్లు ఏమీ చేయలేక పోతున్నారు. మాట్లాడితే ఓట్లుపోతాయని నాయకుల భయం.

స్థలాలు మాయమైపోతున్నా అడిగేవాళ్ళు లేరు. మున్సిపల్ సిబ్బంది ఫోటోలు

సింహపురి శోభ
చూడర బాబూ!

రెండూ పొగతోటలో తీసినవి. వారెంత దుర్మార్గమైనా ఆక్రమణలో ప్రత్యేకంగా చెప్పలేదు. స్పష్టంగా కళ్ళకు కన్పడు తూనే ఉన్న సంవత్సరాల తరబడి దురా క్రమణ కొనసాగుతూ రోడ్లు ఇరుకైపోతుంటాయి.

అసలే నెల్లూరురోడ్లు ట్రాఫిక్ రద్దీతో ఇరుకైపోయి, వాహనం నడపాలంటే నరకం కనిపిస్తున్నది. దానికి తోడు ఈ ఆక్రమణలు తోడైతే, పాదచారులు నడవటానికి కూడా వీలులేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి! మరి ఈ అధికార్లు అంతదాకా కళ్ళు మూసుకునే వుంటారేమో!

(ఫోటోలు : శ్రీ వి. అనంతరామయ్య, న్యాయవాది.)

ఇదీ పొగతోట సుందర దృశ్యమే! ఆ ట్రాక్టర్లకుపోను మిగిలిన స్థలం మనం రోడ్డుగా వాడుకోవాలి! తప్పదు!

పొగతోటలోని ఒక హోటల్‌కు రోడ్డే స్టోర్‌రూము. కట్టెలు, బొగ్గు, పొట్టు, తదితరాలతో రోడ్డు నెట్లా నింపేసివున్నారో చూడండి.

అయితే వారు స్వంతస్థలంనుండి లేని పడవేరటు; అనుక్షణం ప్రాణభీతితో, పగలూ రాత్రీ వెలుగుల సెప్పై చూసుకుని వచ్చి తమను వచ్చేటప్పుడు వెళ్తున్నట్లు రావ భయంతో, ప్రాణాలు పిడికిట్లో పెట్టుకుని బతికే ఆభాగ్యులు; కాని లక్షలకు లక్షలు ఆర్జించే వ్యాపారులు నడిబొడ్డులో మరో నాగా రోడ్డును దురాక్రమించి తమ స్వంత ఆస్తులుగా చేస్తున్నాయి. అయితే ఈ దృశ్యం పదవరకే; మునిసిపల్ నేతలు, అధికార్లు అక్కడికొచ్చేసరికి కళ్ళు మూతలు పడిపోతాయి. అవి పడకున్నా, పడేటట్లు చూడగల సత్తా వున్నవారాయె; వ్యాపారస్తులు. అడిగేవాడులేనప్పుడు నగరంలోనేమి ఇక్కడ-పూర్తి రోడ్డునే తమ అబ్బసొత్తుగా భావించి, ఆక్రమించుకొంటాడు. పేదలు

శ్రీ కామాక్షితాయి ప్రసన్న

శ్రీ మల్లికార్జునస్వామి కామాక్షితాయి దేవస్థానం

జొన్నవాడ-నెల్లూరుజిల్లా

వేలం టెండరు ప్రకటన

నెల్లూరుజిల్లా, బుచ్చిరెడ్డిపాళెం మండలం, జొన్నవాడ క్షేత్రమున వేంచేసియున్న శ్రీ మల్లికార్జునస్వామి కామాక్షితాయి దేవస్థానమునందు ఈ క్రింద కనుపరచిన హక్కులను తేది 16-3-89 ఉదయం 11 గం॥ నుండి సదరు దేవస్థానం కార్యాలయమువద్ద బహిరంగవేలము వేయబడును. వేలం షరతులను కార్యాలయము పనివేళల యందు వేలంలో కార్యనిర్వహణాధికారి వారిని సంప్రదించి పొందవలసినదిగా కోరుచున్నాము.

— హక్కుల వివరణ —

1) కొబ్బరిచిప్పల సేకరణ హక్కు 1-4-89 తేది నుండి 31-3-90 తేది వరకు (ఒక సంవత్సరము)
2) ప్రసాదములను విక్రయించుకొను హక్కు 1-4-89 తేది నుండి 31-3-90 తేది వరకు (ఒక సంవత్సరము)
3) తలనీలాలు ప్రోగుచేసుకొను హక్కు 1-4-89 తేది నుండి 31-3-90 తేది వరకు (ఒక సంవత్సరము)
4) మామిడితోట సర్వే నెం. 16/3, 18/2, విస్తీర్ణము ఎ 6-00 (ఫలసాయపు హక్కు) (ఒక సంవత్సరము) 1-4-89 తేది నుండి 31-3-90 తేది వరకు

- టెండరు ప్రకటన -

1-4-89 తేది నుండి 31-3-90 తేది వరకు అనగా 1989-90 ఆర్థిక సంవత్సరమునకు దేవస్థానమునకు కావలసిన టిక్కెట్టు పుస్తకములు బ్రహ్మోత్సవ, తదితర పండుగల ఆహ్వాన పత్రికలు ప్రింటుచేయుట 16-3-1989 తేది లోపల టెండర్లు కార్యనిర్వహణాధికారికి చేరునట్లుగా పంప కోరడమైనది.

-ము. సుబ్బరామయ్య
కార్యనిర్వహణాధికారి

మనుషుల రక్తంతో టౌనుబస్సులు శుద్ధి చేస్తున్నారు యజమానులు!

నెల్లూరు టౌనుబస్సులు మరొక యువకుడ్ని హాస్పిటల్ పాలుచేశాయి. కామాక్షి థియేటర్‌లో పనిచేసే సుధాకర్ అనే పాతికేళ్ల యువకుడు 24 తేది రాత్రి దర్గామిట్ట, టిటిడి కళ్యాణ మండపం సమీపంలో టౌనుబస్సులనబడే మృత్యుశకటపు ఇనుపచక్రాలకింద పడి నలిగిపోయాడు. సైకిల్‌పై రోడ్డుకారగా పోతుండినాడట; రెండు టౌనుబస్సులు ఒకదానిని ఇంకొకటి ఓవర్‌టేక్‌చేయడంకోసం పక్కతెలియని వేగంతో, రోడ్డుపై అడ్డదిడ్డంగా పిచ్చికుక్కలమాదిరి దౌడుతీస్తూవచ్చి సైకిల్‌ను గుద్దాయట. వైరుక్రింద సైకిల్‌తోసహా పడిన ఆ యువకుడికి తలపగిలింది; కాళ్ళు వచ్చరైపోయాయి. మద్రాసు ఆస్పత్రిలో కోలుకొంటున్నాడు. ఆ ప్రమాదంలో అతడు బ్రతికి బయటపడడమందే, అతడి తల్లిదండ్రుల అదృష్టమనాలి!

రాత్రిపూట ఆ సెంటర్‌లో ఎప్పుడూ లైట్లు వెలగవు; కటికచీకటి ఆవరించి వుంటుంది. రోడ్డుమార్జినులోని ఎర్రమట్టి వానకు కొట్టుకొనిపోయి కాలువలుకాలువలుగా ఏర్పడివుంది. అందువల్ల సైకిలే కాదు, ఏ వాహనమూ ఆ ప్రాంతంలో రోడ్డు దిగి, పక్కకు తప్పుకోవడం అసాధ్యం. పాపమా యువకుడు రోడ్డుదిగలేక, మృత్యుపిశాచులమాదిరి మైపైకి దూసుకువస్తున్న

పౌరులు పూనుకో
కుంటే ఈ నరబలులు
ఎప్పటికీ ఆగవు!

టౌనుబస్సుల్ని తప్పించుకోలేక, రావుకు వెంట్రుకవాసి దూరంపోయి, తప్పించుకున్నాడు.

నెల్లూరులో ఈ రాకాసిశకటాలకు బలైపోతున్న అభాగ్యుల సంఖ్య నిత్యమూ పెరిగిపోతున్నది. తమనిర్లక్ష్యంఫలితంగా, తమ విచ్చలవిడి ఫలితంగా, తమ బస్సు డ్రైవర్ల క్రింద మనుషులు వచ్చరైపోతున్నా, రక్తంకాలువలుగట్టి ప్రవహిస్తున్నా టౌను బస్ డ్రైవర్ల, యజమానులలో కించిత్ మార్పు కన్పడటంలేదు. రోములో, నగరలో పరిరక్షణనకనుంతంగా తీసుకుంటున్నారు వారు.

ఏక్షణంలో తమ బస్సులు జాతీయమైపోతాయోయన్న సందిగ్ధంలో ఏ యజమానీ తమ వాహనాలకు సరిసక రిపేర్లు సైతం చేయించడంలేదు. ముప్పాతికభాగం ప్రైవేటు బస్సులు పాత ఇనుపసామాను క్రింద అమ్మడానికిసైతం పనికి రాని స్థితిలో వున్నాయి. వాటికి బ్రేకులుండవు; డ్రైవరుకు వాహనంపై అదుపు వుండదు; స్టీరింగు ఎడమవైపుకు త్రిప్పితే, బస్సు కుడివైపుకు తిరుగుతుంది; కొన్ని బస్సులకు ముందు, వెనుక అద్దాలు కూడా వుండడంలేదు. గాలివీసుడుకు లోపలికి దూరే దుమ్ముఫలితంగా ప్రయాణీకులు

—కొరవ 11 వ పేజీలో

బెంగుళూరుకు మరి రెండు కొత్తబస్సులు

ఆర్. టి. సి. వారు కొత్తగా ప్రవేశ పెట్టిన నెల్లూరునుండి బెంగుళూరుకువెళ్లే సూపర్ డీలక్స్‌బస్సును రాష్ట్ర రోడ్లు భవనాలశాఖామంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి 26తేది రాత్రి ఆర్ టి సి బస్‌స్టేషన్లో ప్రారంభించారు. ఈ బస్సు నెల్లూరులో మధ్యాహ్నం 12-30 గంటలకు బయలు దేరుతుంది. నెల్లూరునుండి బెంగుళూరుకు వెళ్లే సెమీలగ్జరీబస్సుకు బదులుగా కొత్తగా ప్రవేశ పెట్టబడిన సూపర్ డీలక్స్‌బస్సుకు టి. ప్ర. వ. ఛైర్మన్ శ్రీ డేగా నారసింహారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ బస్సు రాత్రి 10 గంటలకు నెల్లూరు నుండి బయలుదేరుతుంది.

ఇపుడు ఆర్. టి. సి. నెల్లూరునుండి బెంగుళూరుకు 4 సెమీలగ్జరీ బస్సులు, 3 సూపర్ డీలక్స్ బస్సులు నడుపుతున్నది. నెల్లూరునుండి 384 కిలోమీటర్లు ప్రయాణించే 35 సీట్లుగల ఈ బస్సులో చార్జీ రూ 66-50 లు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆర్. టి. సి. రీజనల్ మేనేజరు శ్రీ యం. హనుమంతరావు డివిజనల్ మేనేజరు శ్రీ పి. వి. వి. ఉదయ శంకర్‌ప్రసాద్ పాల్గొన్నారు.

బెంగుళూరుకు కొత్త బస్సులు వేయడం అభినందనీయమేగాని వున్న బస్సులను సక్రమంగా నిర్వహించడమూ జరగాలి!

ఇవి అంతర్‌రాష్ట్ర బస్సులు కావడం, నెల్లూరుకు చాలాదూరం పోతుండడంతో డ్రైవర్లు, కండక్టర్ల ఇష్టారాజ్యమైపోతున్నదని కొందరు విద్యార్థులు ఫిర్యాదు చేస్తున్నారు. ఉదయం ఇక్కడ బయల్దేరే

సింహపురి

బస్సును మధ్యాహ్నం భోజనానికి ఎత్తుపల్లో ఆపుతున్నారట. అయితే బస్సును తమ వ్యక్తిగత మొగమాటాలకోసం మాంసాహార భోజనహోటల్ ముందు నిలుపుతున్నారట. ఆ చుట్టుప్రక్కల ఎక్కడా శాకాహార హోటల్ లేకపోవడంతో ప్రయాణికులకిబ్బందిగానున్నదని, తిండి లేకుండానే బెంగుళూరు పోవలసి వస్తున్నదని ఒక విద్యార్థి ఫిర్యాదుచేశారు.

ఇంకొక విద్యార్థి చెప్పడం-రాత్రిపూట బెంగుళూరునుండి బయల్దేరే బస్సుడ్రైవర్లు తాగి బండితోలుతున్నారట. మత్తు తగ్గింతర్వాత సారాయి కొట్టమందునిల్పి, కాఫీ హోటల్‌కు పోయివచ్చేనంతదర్జాగా మందు పట్టిస్తున్నారట. మొన్నొకరోజు ఒక డ్రైవరు బెంగుళూరు సిటీలోనే రోడ్డు దిగడ వద్ద పైకి బస్సు ఎక్కించి బీభత్సం సృష్టించాడట.

—కొరవ 8 పేజీలో

విలేఖరులు కావాలి!

జమీన్‌రైతు వారపత్రికకు ఈదిగువ కేంద్రాలలో విలేఖరులు కావాలి; జర్నలిజం పట్ల అభిరుచి, ఆసక్తి, వార్తాసేకరణ అనుభవం కల్గిన విద్యావంతులైన యువకులు దరఖాస్తు చేయవచ్చు. ప్రతిభను బట్టి ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడుతుంది.

గూడూరు, నాయుడుపేట, సూళ్ళూరుపేట, కోట, వాకాడు, వెంకటగిరి, రాపూరు, ఉదయగిరి, వింజమూరు, కనిగిరి, కోవూరు, ఇందుకూరుపేట, వెంకటాచలం.

జమీన్‌రైతు -సంపాదకుడు

ఆక్రమణల తొలగింపును అందరూ సమర్థించాలి!

బుజబుజనెల్లూరు [illegible]

28 వ తేది ఉదయం నెల్లూరు టి. ఎస్. పి. తొందరపాటుకు నిరసనగా బుజబుజనెల్లూరు ఆక్రమణదారులతో సభపెట్టి ప్రసంగిస్తున్న మాజీ మంత్రి ఆనం సంజీవరెడ్డి, ప్రక్కన జె. కె. రెడ్డి.

రెండుసెలలుగా దురాక్రమించుం ప్రారం భించారు. గృహనిర్మాణానికి ఎంతో [illegible] ... [illegible]

...వప్పుకూడా వేసుకున్నారు.

అయితే ఈ ఆక్రమణలకు ఒక పద్ధతి పాడు లేవు. ఇంటికి వదురుగా కన్పించిన [illegible]

—కారవ 10 వ పేజీలో

"తెప్పలుగా కప్పలు పదివేలుచేరాయి సుమతీ!"

మంత్రిగా శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి నెల్లూరుజిల్లా తొలిపర్యటన జరిగిన తీరుచూస్తే సుమతీ శతకకారుడు ఎంత దూర దృష్టి కల్గినవాడోగదా అన్పించింది. అధి కార కడుపుతో పదేళ్ళుగా పీడుపడివుండిన జనంవారి తోగిలిలోకి మంత్రిత్వమనే కొత్త నీరు వచ్చి చేరగానే ఎంత సంబరమో, ఎంత సంరంభమో, ఎంత ఆడంబరమో, ఎంత జనం రద్దీనో చెప్పలేము. ఎక్క డెక్కడివారో, ఎప్పుడెప్పుడివారో, ఎన్ని పార్టీలవారో, ఎంతోకాలం నుంచి దూర దూరంగా వున్న వారూ అక్కడ చేరి పోయారు; ఆప్యాయతలు కురిపించారు; ఆదరణ ప్రదర్శించారు; పూలమాలలతో ముంచెత్తారు; బొట్లతో దెవ్వల దిమ్మెక్కిం చారు; పొగడ్తలతో ఉదిపేసారు; [illegible]

''ఎప్పుడు సంపద గల్గిన
అప్పుడు బందువులొత్తు రదియెట్లన్నన్
తెప్పలుగ చెరువునిండిన
గప్పలు పదివేలుచేరు గదరా సుమతి''

* * *

రామనారాయణరెడ్డి 25 వ తేది ఉదయం గూడూరులో రైలు దిగారు. జిల్లాలోని [illegible] ... ఎమ్మెల్యే శ్రీ దుర్గాప్రసాద్ మంత్రి [illegible]

మంత్రి వేలుకోసి మంత్రికే బొట్టు పెట్టాడు!

25 వ తేది సాయంత్రం ట్రంకు రోడ్డు ఊరేగింపులో రామనారా యణ రెడ్డికి ఒక తెలుగు యువ కిశోరం రక్తతిలకం దిద్దుతానని ముందుకొచ్చాడట; మంత్రిగారు ఒక్క నిముషం నిలబడ్డారు. ఆయువ కుడు హఠాత్తుగా మంత్రివేలు తన చేతిలోకి తీసుకొని బ్లేడుతో సర్రున కోసి, ఒళ్ళున కారిన రక్తాన్ని తన వేలితో అద్దుకుని మంత్రికి 'రక్త తిలకం' పెట్టాడు. రెప్పపాటులో జరిగిపోయింది ఈ ప్రహసనం. పాపం మంత్రిగారు తన మిత్రుడు డాక్టర్ శ్రీధరరావును పిల్చుకుని రెండు ఇంజక్షన్లు చేయించుకుని, పెద్దకట్టు కట్టించుకోవలసివచ్చింది. ఆ తెలుగు వానరుడెవడో వెతికి అన్నగా సభలకు పంపితే బాగుం టుందంది!

మాత్రం దీపికా పెట్టించారు; మంత్రితో పాటు తనకూ పెట్టకపోతారా అని [illegible]

—కారవ 12వ పేజీలో

వాటాలు లేకుండా ఉద్యోగాలిస్తారట- మనల్నినమ్మమంటాడు కావలి ఛైర్మన్!

కావలి మునిసిపాలిటీలో కొత్తగా ఉపా ధ్యాయులను ఎన్నిక చేసే విషయంలో ప్రతిక పాత్రికపదకై జరుగుతుందేదప్ప, కొన్ని లక్షల. ఇతర రాజకీయ నాయ కుల మధ్య వాటాల ప్రసక్తే లేదని మున్సి పల్ ఛైర్మన్ డాక్టర్ యం. ప్రభాకర నాయుడు తెలిపారు. ఉపాధ్యాయుల ఎన్ని కలో మున్సిపల్ ఛైర్మన్‌గాని, ఫ్లోర్ కమిటీమెంబర్లుగాని చేయగల్గిందేమీ లేదని, ప్రొఫెసర్ నిర్వహించు జాబు ప్రకారం ప్రతిభావంతులనే పరిశీలించ దేస్తా మని అన్నారు. ప్రతిభావంతులకే ఉద్యో గాలివ్వడం జరుగుతుందనికూడా శ్రీ ప్రభా కరనాయుడు స్పష్టంచేశారు. మనం నమ్మా ల్సిందే, నమ్మక ఏంచేస్తాం చెప్పండి!

కావలిలో కర్షకపరిషత్ ప్రారంభం

కావలి మండల వ్యవసాయ కార్యాలయం కార్యాలయంలో 26 వ తేది ప్రారంభించబడ్డ మండల కర్షకపరిషత్‌కు మండలాధ్యక్షుడు శ్రీ నాయుడు రామప్రసాద్ ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి కావలి డివిజన్ వ్యవసాయశాఖ సంచాలకులు శ్రీ యం. వి. కృష్ణమూర్తి అధ్యక్షతవహించారు. ఆయన [illegible]

జిల్లావార్తలు

తన ప్రసంగంలో అధికోత్పత్తి, ధాన్యం నిలవలు, [illegible] ... నాయుడు రామప్రసాద్ [illegible]

[illegible] ఈ పరిషత్ [illegible] ... అభివృద్ధిని [illegible] ... శ్రీ ఎం. రామమూర్తి [illegible]

చింతవరం గ్రామాన్ని మండల కేంద్రం చేయాలి!

[illegible]

—కారవ 10 వ పేజీలో

Statement about ownership and other particulars about the News Paper

ZAMIN RYOT (Telugu Weekly)

Nellore - Andhra Pradesh

Form IV (See Rule 8)

1) Place of Publication : 17/170, Thipparajuvari Street, Nellore (A. P.)
2) Periodicity of Publication : Weekly
3) Printer's Name : N Dolendra Prasad
   Nationality & Address : Indian 17/170, Thipparajuvari St., Nellore. AP
4) Publisher's Name
   Nationality & Address : do
5) Editor's Name : do
   Nationality & Address : do
6) Names and Addresses of the Individuals who own the Newspaper and partners or Share Holders holding more than one percent of the total capital:

Zamin Ryot Committee:

1. Sri N. Sree Ramamurthy, A. K. Nagar, Nellore-4 — President
2. Sri T Vanamali, Near Spinning Mill Colony, A. K Nagar, Nellore-4 — Secretary
3. Sri N. Dolendra Prasad, Zamin Ryot Buildings Nellore-1 — Member
4. Sri N. Kosala Ram, No. 8, Sriram colony, Abhiramapuram Madras-18 — Member
5. Sri N. Yaminichandra, Revenue Colony, Nellore-4 — Member

I, N. Dolendra Prasad hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

N. DOLENDRA PRASAD, Publisher.

నెల్లూరు చలువ పందిళ్లు

విహార్మకుడు

రామనారాయణ రెడ్డి

కోర్టు ల వనాఖ మంత్రి శ్రీ ఆనం రామనారాయణరెడ్డి 6 తేది నెల్లూరు రావచ్చునని అనధికార వర్తమానం ఇంకా ధృవపడలేదు. 11, 12 తేదులలోమాత్రం గ్యారంటీగా వస్తారట.

గండిపాళెం నీళ్లు - కలెక్టరు వివరణ

గండిపాళెం నుండి, రాళ్లపాడు రిజర్వాయర్‌కు నీళ్లు వదిలేయడం విషయంలో తన ప్రమేయమేమీలేదని కలెక్టర్ శ్రీ కొప్పుల రాజు తెలియజేశారు. గతవారం మా వార్తపై ఆయన వివరణ ఇస్తూ నీళ్ళు వదలించమని తాను ఆదేశమివ్వలేదని, ప్రభుత్వమే ఉత్తర్వు జారీచేసిందని; 28 తేది సమావేశం ప్రశాంత వాతావరణంలో జరగడానికి ఏర్పాటు చేసింది తానని. గండిపాళెం రిజర్వాయరు నీళ్ళు, దానిఆయకట్టు అంతటికీ సక్రమంగా వినియోగపడేట్లు తీసుకోదగిన చర్యలవిషయమై రైతులతో మాట్లాడడంకోసం ఏర్పాటుచేసిందని చెప్పారు కలెక్టరుగారు.

చమత్కార ధోరణిలో, మేము చేసిన వ్యాఖ్యలు కలెక్టరుగారిని నొప్పించినట్లున్నాయి; మా వ్యాఖ్యల్లో వేరే ఉద్దేశ్యమేదీ లేదు. అవి వారిని నొప్పించివుంటే విచారం వ్యక్తం చేస్తున్నాము.

అప్పుల వసూళ్ళు - రైతుల్లో గగ్గోలు

జిల్లా సహకారబ్యాంకు అధికారులు అప్పు వసూళ్ళపేరుతో ఊళ్ళమీద పడుతున్నారు. మొంగోలుకుపై కోతలు ఇప్పుడిప్పుడే పూర్తి అవుతున్నాయి; ఐ ఆర్ 20 కోతకురావడానికి ఇంకా వ్యవధివుంది. ఈ సమయంలో రైతుల దగ్గర చిల్లిగవ్వ కట్టబడదు. అది తెలిసీ అప్పులు కట్టమని గొంతుమీద కూర్చోవడం దుర్మార్గం. పైగా తగినవ్యవధికూడా ఇవ్వకుండా ఇళ్ళలోని వెంబు తపేళాలు బయటకు విసిరేస్తామని బెదరిస్తున్నారట; జప్తుపేరుతో భయపెడుతున్నారట. గ్రామాల్లో గగ్గోలుగా వుంది.

జనరల్ మేనేజర్ గారూ! బంగారుగొడ్డును పితికితే వచ్చేది పాలుకాదు, రక్తం; రైతులను వృధాగా పీడించినందువల్ల మీ దివాలా బ్యాంకేమీ బాగుపడదు; ఏ ఏ పరిస్థితులలో ఎప్పుడెప్పుడు వసూళ్ళు పూర్తవుతాయో తెలుసుకుని దండయాత్రలకు మీ సైన్యాన్ని తోలండి!

సిపిఓ బదిలీ

చీఫ్ ప్లానింగు ఆఫీసరు శ్రీ వి. శ్రీనివాసరావును కృష్ణాజిల్లాకు బదిలీచేశారు. ఏడున్నర సంవత్సరం ఒకే ఆఫీసులో పని చేసిన సమర్థుడాయన. సమర్థతలోమారిన కలెక్టర్లందరికీ తలలో నాలుకవలె వ్యవహరించేవాడు. ఆ మిత భాషి - సౌమ్యుడు - భోళా మనిషి! ప్రభుత్వం ఆయనకు 'తెలుగు సేవా' పత్రం బహూకరించింది. 1 తేది సాయంత్రం కలెక్టరు శ్రీ కొప్పులరాజు గారి అధ్యక్షతన జరిగినసభలో ఆ పత్రం ఆయనకందజేశారు.

* * *

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫత్తేఖాన్‌పేట బ్రాంచి మేనేజరు శ్రీ వి. శ్రీరామచంద్రమూర్తిని తిరుపతి రీజనల్ ఆఫీసులో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరుగా ప్రమోషన్‌పై బదిలీచేశారు; ఆయన స్థానంలో తిరుపతి నుండి శ్రీ వి. ఎం. వెంకటేశ్వర్లు నియమితులైనారు.

శ్రీరామచంద్రమూర్తి సమర్థులైన బ్యాంకు అధికారి, స్నేహపాత్రుడు.

రేప్ కేసును రాజకీయంచేశారు!

కొత్తపాళెం హరిజన అవివాహిత యువతిని అనేగారిమాడికి చెందిన అల్లారెడ్డి రవీంద్రరెడ్డి రేపుచేసినాడనే నేరారోపణను సి.పి.ఎం. వారు పూర్తిగా రాజకీయం చేసివేశారు. రేప్‌కేసులువంటి నేరాలను రేప్ కేసులుగానే పరిగణించి, నేరం రుజువైతే కాకుండా, నేరస్తుడు తప్పించుకోకుండా చూడడం అవసరమేగాని, రాజకీయ పార్టీ సమస్యగాచి తయంవల్ల నేరం తీవ్రతే దెబ్బతినిపోతుంది. కొత్తపాళెం హరిజనులు తమపార్టీవారుకాబట్టి సి. పి. ఎం. వారు నెల్లూరు మొదలు హైదరాబాదు వరకు ఇన్ని రభసలు రావిడ్ల చేస్తున్నారుగాని, నిత్యం అనేకచోట్ల అసంఖ్యాకంగా జరుగుతున్న ఇటువంటి నేరాల విషయంలో ఇంతటి శ్రద్ధాసక్తులే ప్రదర్శిస్తున్నారా! ఇంత నిర్మొగమాటంగా నిలదీసి అడుగుతున్నందుకు మార్క్సిస్టు మిత్రులు మాపట్ల దురభిప్రాయపడకూడదని మనవి.

ఈ సమస్య మొన్న శాసన సభలో ప్రస్తావనకువచ్చింది. జక్కా వెంకయ్య గారు చర్చకుతెచ్చారు. సి.పి.ఎం. నాయకుడు శ్రీ నర్రా రాఘవరెడ్డి ప్రభృతులు కూడా మాట్లాడారు. నెల్లూరు రూరల్ ఎస్. ఐ. మీద ఆరోపణ తెచ్చారు కాబట్టి అతన్ని వెంటనే బదిలీచేస్తామని, విచారణ తర్వాత మొదట వైద్య పరీక్ష జరిపిన డాక్టర్‌తో తప్పువుంటే ఆమె మీద చర్య తీసుకుంటామనిముఖ్యమంత్రిగారుచెప్పారు. శాసనసభలో ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం నెల్లూరు రూరల్ ఎస్. ఐ. శ్రీ షేక్ ఖాసీం జలాయపల్లెకు బదిలీగావింపబడినారు. డాక్టరుకుసంబంధించి విచారణకు కూడా ఇంకా ఎటువంటి ఉత్తరువులూ వచ్చినట్లులేదు.

ఒకఅసాధారణమైనవిషయంఏమిటంటే- ఈ సంఘటనసుగూర్చి విచారణ జరపడానికి ఒక పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్‌ను పంపగలననికూడా ముఖ్యమంత్రి శాసనసభలో ప్రకటించారు. నెల్లూరు జిల్లాలో ఎన్ని వందల వేల అత్యాచారాలు జరిగివుంటాయో చెప్పలేము. హరిజన స్త్రీలమీద కూడా ఎన్నో బలాత్కారాలు జరిగాయి. కాని స్థానికంగా దర్యాప్తులు జరగడం, కేసులు పెట్టడం, శిక్షలు విధించబడడం జరిగింది గాని; ఇటువంటివాటి దర్యాప్తు ఎస్. పి. స్థాయికి మించిన స్థాయికలిగిన అధికారికి పోయినట్లు వినలేదు. హరిజనుల విషయమైతే మానభంగాలేకాదు, అవమానంగా మాట్లాడినా చర్యలు తీసుకోడానికి ప్రత్యేకచట్టాలు వున్నాయి. ఈ చట్టాలక్రింద అర్జునరావుగారివంటి కలెక్టర్లు వెంటనే చర్యలుతీసుకొని, నేరస్తులను శిక్షింపచేయడమే కాక, బాధితులకు తగిన పరిహారం చెల్లింపజేసిన సార్యక్రమాలుకూడా ఎన్నోవున్నాయి. కొత్తపాళెంవిషయంలో కూడా ఎస్. పి. న్యాయంచేయడనిభావిస్తే, దర్యాప్తుజరిపి తగిన చర్యలు గైకొనవలసిందిగా కలెక్టరు రాజుగారిని ప్రభుత్వం కోరివుండవచ్చు. ఆయనా కాదనుకుంటే డి. ఐ. జి. కి ఆ బాధ్యత అప్పగించి వుండవచ్చు. మీదు దాదు ఎవ్వరూకాదని, ఒక్కసారిగా ఈ సాధారణ నేరవిచారణకు

—తరువాయి 7 వ పేజీలో

డాక్టరేట్

నెల్లూరు వేద సంస్కృత కళాశాల తెలుగు లెక్చరర్ శ్రీ కె. నరసింహారెడ్డికి శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం డాక్టరేట్ పట్టా ప్రదానం చేసింది. కవికోకిల దువ్వూరు రామిరెడ్డి కవిత్వంపై ఆయన సమర్పించిన పరిశోధనా పత్రానికి ఈ పి హెచ్ డి ఇచ్చారు.

నరసింహారెడ్డికి మా అభినందనలు.

సంక్షోభం

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్ వివిపింది కోపరాహలను అపకపోయిన చేయాలని సంప్రదాయం. వెంకటేశ్వర రావుగారు ఇచ్చిన సలహాను ఆయన పట్టించుకోలేదు. అవమానాలు, అవరోధాలు ఎదురైన పరిస్థితులలోనూ [illegible] పదవి, అటువంటిదానిని ఆయన వదులుకోలేకపోవడం [illegible] ఎన్టీఆర్ పంతం పట్టడమన్నారు.

కె. ఇ. కృష్ణమూర్తి, జానారెడ్డి వద్దరి ఇద్దరు గత రెండు మూడు రోజులుగా ఎమ్మెల్యేల రాకపోకలు తీవ్రమైనాయి. [illegible] సూచించిన విధంగా [illegible] పార్టీని వదిలిపెట్టే వైపు అవకాశం ఉన్న పదవులకోసం తిరుగుబాటుదారులన్న ఆపవాదు వస్తుంది కాబట్టి, పార్టీలోనుండే పోరాటం జరపాలన్న నిర్ణయానికి వీరు వచ్చినట్లు కన్పిస్తున్నది. లెజిస్లేచర్ పార్టీ సమావేశం జరపడానికి నిర్ణీత కాలానికి నోటీసు ఇవ్వడం ద్వారా ఆ ప్రజాస్వామిక పద్ధతి జరగాలి. [illegible] అయితే అందుకవసరమైన సంతకాల సేకరణ జరుగుతోందంటారు.

పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం ఉండాలని స్పీకర్‌గారు చేసిన ప్రకటన ఎమ్మెల్యేలకు [illegible] అందుకున్న వర్గాలంతో ప్రకటన [illegible] ఆశించలేరు. రానున్న పరిణామాలను జాగ్రత్తగాలోనూ ఆయన స్పష్టమైన వైఖరి ప్రదర్శిస్తారు.

నెల్లూరుముచ్చట్లు

(6వ పేజీ తరువాయి)

ఒక బి. జె. పి. నే పంపులానని ముఖ్యమంత్రిగారు సెలవివ్వడం విచిత్రమైన సి. పి. ఎం. వారి ప్రతిపక్షనేతగా ఏమైనా మరి పొంచివుంటాయేమో!

మరో విస్మయకరమైన విషయం. ఆ రిస్టు గావింపబడిన నేరస్తుడు రవీంద్రరెడ్డి కోర్టులో బెయిలుకు పిటీషను పెట్టుకుంటే, అతనికి జామీనునివ్వకూడదని సి.పి.ఎం. వారు కోర్టువద్ద ఒక ప్రదర్శనం నిర్వహించారు. జామీను ఇవ్వడం ఇవ్వకపోవడం, కక్షలు విధించడం, విధించకపోవడం అంటే శాసించిన, ప్రదర్శనలు జరిగేట్లుంటే ఇక న్యాయస్థానాలెందుకు, న్యాయమూర్తులెందుకు, న్యాయశాస్త్రాలెందుకు? ఇది ప్రమాదకరమైన ధోరణి అని చెప్పక తప్పదు. ఈ మానభంగానికి సంబంధించి సి. పి. ఎం. వారు ఆందోళన చేశారు, అధికార్ల దృష్టికి తెచ్చారు, కేసును మాఫీ చెయ్యడానికి వీలు లేకుండా ప్రజాభిప్రాయాన్ని సృష్టించారు. ఆ పార్టీ అంతటితో సరిపెట్టుకొనివుంటే దార్శనికంగా, సముచితంగా వుండి వుండేది.

ఇక ఆ మానభంగానికి సంబంధించిన తెలుస్తున్న కొన్ని వివరాలు:- మానభంగం జరిగింది ఫిబ్రవరి 9 తేది. జూబ్లీ హాస్పిటల్‌కు వైద్యపరీక్షకు తీసుకపోయింది 10 తేది సా. 4.30 కు. ఆస్పత్రి అసిస్టెంటు సివిల్‌సర్జన్ డాక్టర్ శ్రీమతి కామేశ్వరమ్మ మానభంగానికి గురియైన మస్తానమ్మ కన్నెపొర చెరగలేదని, అందువల్ల మానభంగం కాదని అభిప్రాయం వెలిబుచ్చినట్లు తెలుస్తున్నది. కాని అది తుది అభిప్రాయం కాదని ఆస్పత్రి వైద్యవర్గాలు పేర్కొంటున్నాయి. దానిమీద తిరుగా పెద్దాస్పత్రి అసిస్టెంటు సివిల్ సర్జన్ డాక్టర్ అంజలీబాయి చేత వైద్యపరీక్ష జరిపించబడింది ఫిబ్రవరి 20 తేది. ఆమె మొదటి డాక్టరు రిపోర్టుకు భిన్నమైన అభిప్రాయం వెలుబుచ్చినట్లు తెలుస్తున్నది. అదికూడా తుదిరిపోర్టు కాబోదు. అసలు ఒక అసిస్టెంటు సివిల్‌సర్జన్ వెలిబుచ్చిన అభిప్రాయం సందేహాస్పదమైనదనుకున్నపుడు, అంతకంటే పైస్థాయికలిగిన లేడీ డాక్టరుచేత పరీక్ష చేయించరేమో, అసలు స్థానికంగా జరిపించడం సమ్మతగింది కాదనుకుంటే తిరుపతికి పంపరేమో సరిగాని, ఇక్కడే మరో అసిస్టెంటు సివిల్ సర్జన్‌చేత పరీక్ష జరిపించడం ఏమిసాంప్రదాయం? మొదటిపరీక్ష జరిగిన పదిరోజుల తర్వాత మళ్ళీ పరీక్ష జరిపించడం ఏమిటి?

బాధితురాలికి సంబంధించి మొదట పోలీసుకు మానభంగంగా రిపోర్టు చేయలేదని, సి. పి. ఎం. నాయకుడు శ్రీ రమణయ్య ఎస్.పి.దృష్టికి తీసుకపోయినప్పుడు ఆయన ముందుగా రేప్ అని ఎందుకు చెప్పలేదని ప్రశ్నిస్తే, అవివాహిత కాబట్టి పెళ్ళి కాదనే భయంతో ఆ విధంగా రిపోర్టు చేయలేదని ఆమె బంధువులు చెప్పారని, అప్పుడు దాన్ని రేప్ కేసుగా రిపోర్టుచేసి, ముద్దాయిని అరెస్టుచేసి రిమాండుకు పంపినట్లు ఎస్. పి. శ్రీ పూర్ణచంద్రరావు చెప్తున్నారు. ఆకేసు దర్యాప్తును కొత్త డి. ఎస్. పి. శ్రీ వేణుగోపాల్‌కు ప్రత్యేకంగా అప్పగించినట్లు కూడా వారు చెప్పారు.

ముద్దాయి రవీంద్రరెడ్డి జామీనుమీద విడుదలైనాడట. కేసు దర్యాప్తుకు రూరల్ సి. ఐ. తో కలిసి డి. ఎస్. పి. ఈ రోజు (8 తేది) పొదలకూరు పోయివుండినారు.

మునిసిపల్ రభస

కమీషనరు, కాంగ్రెస్ కౌన్సిలర్ల వివాదంపై 25 తేది సాయంత్రం నెల్లూరు మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో పెద్ద రభస జరిగింది. తెలుగుదేశం కౌన్సిలరు శ్రీ శ్రీధర కృష్ణారెడ్డి కాంగ్రెస్ కౌన్సిలర్లను అభిశంసించాలంటూ ఒక తీర్మానం ప్రవేశపెట్టారు. దానిపై ఇరుపక్షాలవారూ పెద్దగా అరుచుకున్నారు. చివరకు, కమీషనర్‌కు మధ్య [illegible] సమయంలో రాని జరిగిన తర్వాత, ఆ సమస్యను తేలవేసేందుకు అవకాశం లేదని కాంగ్రెస్‌సభ్యులు వాకౌటు చేశారు. గంటసేపు గొంతుచించుకోవడం తప్ప అరుపులతో రభస సృష్టించి, చివర్న ఆ తీర్మానం ఉపసంహరించుకున్నారు.

కౌన్సిలర్లను అభిశంసించడమనే పద్ధతి ఎప్పుడూ ఎక్కడాలేదు మునిసిపల్ చట్టంలోను అవకాశం వుండదుకోము. దర్యాప్తు పెట్టుకోవడానికి, రద్దుగొట్టడానికి తప్ప, ఈ తీర్మానంవల్ల ఏ ప్రయోజనమూ ఒరుగదు. అధ్వాన్నపు పరిపాలనవల్ల మునిసిపాలిటీ పేరువెత్తే మురికి పేదసిక్కు పడ్డట్లున్నారు పౌరులు. ముందు ఆ ఇల్లుచక్కబెట్టండి!

నీటిమట్టం

సోమశిల	5.8 టి. ఎం. సి.
కనిగిరి రిజర్వాయరు	17.0 అ.
సర్వేపల్లి రిజర్వాయరు	4.9 అ.
నెల్లూరు చెరువు	18.0 అ.

నెల్లూరు బజారు

మొలగొలుకు (పాతవి) పుట్టి	2800.00
,, (క్రొత్తవి)	1725.00
బి. ఆర్. 30 (పాతవి)	2500.00
,, (కొత్తవి)	1725.00
సున్నాలు	2800.00
మొలగొలుకు బియ్యం (70 కి)	840.00
బంగారు సవర (8 గ్రా.)	2440.00
వెండి 10 గ్రా.	69.00

• ఉత్తరక్రియలు •

జననం: 18-7-1936 మరణం: 25-2-89

గణపం రాఘవరెడ్డిగారు

వింజమూరు.

25-2-89 తేది హఠాత్తుగా స్వర్గస్థులైనారు
వారి ఉత్తర క్రియలు
9-3-89 తేది గురువారం పెద్దకర్మ
వింజమూరులోని మా స్వగృహమున జరుగును
కావున తెలుపడమైనది

గణపం విజయభాస్కరరెడ్డి-కుమారుడు
గణపం రావమ్మ-భార్య
బయ్యపురెడ్డి చెన్నారెడ్డి, వెంకటరమణమ్మ అక్క, బావ
మరియు తమ్ముళ్లు, చెల్లెళ్లు, బావలు, అల్లుళ్లు,
కుమార్తెలు, మనువలు

అభ్యంతరంలేదు

చిరంజీవి ప్రసూనకు

నీవు వెళ్ళినతర్వాత వ్రాసిన ఉత్తరం చేరింది. నీవు క్షేమంగా వున్నందుకు సంతోషం. నిమ్మళ్ళద్దరినీ సంతోషంగా స్వీకరిస్తాము. మాకేమాత్రము అభ్యంతరం లేదు. మీరిద్దరూ వెంటనే మావద్దకు రావలసిందిగా కోరుతున్నాము.

మీ అమ్మ, నాన్న
మామండూరు మునికృష్ణయ్య
శ్యామల-కాళహస్తి
C/o టి. చంద్రశేఖర్
సైపిస్టు జిల్లాపంచాయతీ ఆఫీసు-నెల్లూరు

హెచ్చరిక

నెల్లూరు టవున్ గ్రిద్దలూరు [illegible] కుటుంబమునకు సంబంధించిన [illegible] చెరువులు దాఖలా భూములలో [illegible] 1972వ సం॥ లగాయతు కవులుదారుడు [illegible] వుంటూవుండి, సుమారు 9 సం॥ [illegible] సదరు భూములలో సమష్టిన సగభాగము [illegible] గ్రిద్దలూరు లక్ష్మీనరసింహము గ్రిద్దలూరు కృష్ణమూర్తి అనువార్ల వద్ద కౌలుకు [illegible] చేసివున్నాను. మిగిలిన సమష్టిన సగభాగము గ్రిద్దలూరు రాధాకృష్ణ [illegible] గ్రిద్దలూరు ఆనంద రమణరావు [illegible] వారం వద్ద కవులుకు తీసికొని [illegible] మొత్తాలు చెల్లించుచున్నాను. ఈ కవులుకు [illegible] వున్న భూములకు సంబంధించి నెల్లూరు [illegible] డిస్ట్రిక్టు మునసబుకోర్టులో Q. S. No [illegible] 1916/88 దున నామర్థ్య, స్వంతదారు [illegible] మధ్య వ్యవహారము జరుగుచున్న [illegible] సదరు భూములను పైవారలు నాకు తెలియకుండా ఇందులకు విక్రయించుటకు ప్రయత్నించుచున్నట్లు తెలియుచున్నది. అట్లు విక్రయించుటకు గాని, అన్యాక్రాంతము చేయుటకు గాని వారలకు హక్కులేదు. అట్లా ఎవరైన వారల వద్ద కొన్నయెడల ఆ విక్రయం చెల్లదని ఇందుమూలకముగా హెచ్చరించుచున్నాను. షెడ్యూలు నెల్లూరు జిల్లా, [illegible] పల్లి [illegible] మండలము వరిగొండ గ్రామంలోనిమాగాణి భూముల వివరం.

స. నం.	స. నం.	పూర్తి విస్తీర్ణం	అమ్మకపు విస్తీర్ణం
52	955	3.36	2.84
	960	3.48	2.34
	984.B	1.42	1.42
331	984.A	1.80	1.80
	940.1	4.48	4.48
358	940.2	4.60	0.06
			13.81

ఎన్నపురెడ్డి రామిరె[డ్డి]
రావు [illegible]

వరి విత్తనం

నం. 9000 రకం వరి విత్తనం [illegible] కావలసినవారు సంప్రదించవలెను.

దేశిరెడ్డి సోమశేఖర రెడ్డి

[illegible]

([illegible])

ప్రకటన

నెల్లూరు జిల్లా, [illegible] మండలములో చేరిన [illegible] గ్రామ [illegible] గ్రామములో పట్టా నం. 4 దాఖలా సర్వే నం. 77-1 పూరా [illegible] ఎ 2.04 సెం., సర్వే నం. 78-2 ఎ 2.80 సెం., సర్వే నం. 78-4 ఎ 0.18 సెం. మొత్తం ఎ 5.85 సెం. భూమిని, [illegible] కాపురస్తురాలు, [illegible] గారి భార్య [illegible] గారివద్ద 18-7-1976 తేదిన కొనుగోలు చేసుకొని, పట్టాదారు [illegible] పొంది, నేనే వ్యవసాయం చేసుకొనుచూ, 1385 ఫసలీ [illegible] గవర్నమెంటు [illegible] పూర్తి హక్కుతో అనుభవించుచున్నాను. సదరు ఎ 5.85 సెంట్లు [illegible] భూమి నా స్వాధీనానుభవములో గలదు.

ఈ భూమితో [illegible] గారికి గాని, వారి వారసులకు గాని యేవిధ సంబంధము లేదు. సదరు భూములను ఎవరైనా [illegible] విక్రయించుటకు [illegible] యెడల, అట్టి విక్రయములు చెల్లనేరవని ఈ ప్రకటనద్వారా యావన్మందికి తెలియ చేయడమైనది.

ఎం. చెంగమ్మ
W/O. [illegible]రెడ్డి
[illegible] గ్రామం
[illegible] పోస్టు తాలూకా
చెంగల్పట్టు జిల్లా (T.N)

కడప జిల్లా జడ్జిగారి కోర్టులో

O. P. No. 523/88

(In the matter minor P. Suneel Kumar S/o. P. S. Chndra Mohan Aged 14 Years)

పి. మునెమ్మ [illegible] సరస్వతమ్మ
w/o. P. S. చంద్రమోహన్
డోర్ నం. 12/249
[illegible], కడప ...పిటిషనరు

Vs.

నిల్ ...రెస్పాండెంట్లు

మైనరు [illegible] పి. సునీల్‌కుమార్ యొక్క క్రింద కనబడు ఆస్తిని అమ్ముటకు గాను [illegible] పిటిషను దాఖలు చేయబడినది. ఏ వరికైనా ఆక్షేపణలు వున్న యెడల [illegible] 8.4.89 తేది [illegible]. లేనియెడల [illegible] నిర్ణయించబడును.

Schedule: The house bearing Door No. 12/239-c situate with in Cuddapah Municipal Limits.

East: Jangam Sivaiah and other's houses, West: House of Jangam Lingamurthy and others North: Sandhu Rastha, South: Veedhi Rastha.

-పి. [illegible]
పిటిషనరు యొక్క అడ్వకేటు

శివారెడ్డి పద్యాలు

రామారావు సినిమా

రామారావు సినిమాలన్ని [illegible]
[illegible]
[illegible]
సినిమాల్లో [illegible]!

తుమ్మగుంట అయ్యప్ప

[illegible]
[illegible]
[illegible]
తుమ్మగుంట [illegible]!

[illegible] బ్రహ్మోత్సవాలంట
[illegible]
[illegible] అయ్యప్పస్వామిని
చూసిరండి ముక్తి సులభమండి!

కరెంటు

[illegible]
[illegible]
[illegible]
[illegible]!

ఎక్సూజా

[illegible] ఎక్సూజా రాలేదు!
అప్రతిష్ట ఎంత అవమానము!
[illegible] ప్రోత్సహమానమ్ము
[illegible]!

[illegible]
[illegible]
[illegible]
[illegible], నగ్నసత్యము [illegible]!

సింహపురి

(4వ పేజీ తరువాయి)

అధికార్ల [illegible] ఆకస్మిక [illegible] ప్రమాదకర [illegible] నివారించడం అవసరం.

10 తేదినుండి ఒకేసారి 25 రూపాయలకు హఠాత్తుగా పెంచేశారు. ఇలా ఆకస్మాత్తుగా ఇసుకధర పెంచడం వెనుక కాంట్రాక్టర్ల అధికారుల లాబీవుందని ప్రభుత్వానికి చెల్లించవలసిన టాక్సులుకూడా సక్రమంగా చెల్లించకుండా, బిల్లులు ఇవ్వకుండా ఇసుకను ఇష్టంవచ్చినట్లు కాంట్రాక్టర్లు అమ్ముకుంటున్నారని విశ్వసనీయంగా తెలుస్తోంది. పెంచిన ఇసుకరేటును తగ్గించి, గతంలోవుండిన 5 రూపాయల రేటును స్థిరపరచాలని, రేటును నిర్ణయించే టప్పుడు ట్రాక్టరు, [illegible] యజమానులతో సంప్రదించాలని, ప్రతిట్రిప్పుకు వేబిల్లు యివ్వాలని నెల్లూరుజిల్లా ట్రాక్టరు యజమానుల సంక్షేమసంఘం ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నది.

బి. జె. పి. ధర్నా

నెల్లూరు జిల్లాను కరవుప్రాంతంగా ప్రకటించాలని కోరుతూ బి. జె. పి. కార్యకర్తలు 28 తేది కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఉదయం ఏనిమిది గంటలనుంచి సాయంకాలం ఐదు గంటలవరకు వ్యవసాయానికి విద్యుత్‌కోత విధించకుండా సరఫరాచేయాలని, [illegible] [illegible] కార్యక్రమాలను అన్ని మండలాల్లో చేపట్టాలని, జిల్లాలో కరువుసహాయ చర్యలకోసం నిధులు వెంటనే విడుదలచేయాలని, బలవంతంగా [illegible], కిస్తు వసూలు చేయడాన్ని ఆపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

నూతన కార్యవర్గం

తెలుగు విద్యార్థి నెల్లూరుజిల్లా కమిటీ అధ్యక్షుడుగా శ్రీ వి. జ్ఞానశేఖర్, ఉపాధ్యక్షుడుగా శ్రీరామమూర్తిరెడ్డి, కార్యదర్శిగా శ్రీ నరేంద్రరెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా శ్రీ మురళి, శ్రీ వెంకటేశ్వర్లు, కోశాధికారిగా శ్రీ ఎస్. కె. ఇబ్రహీం ఎంపికైనారని తెలుగు విద్యార్థి అడ్‌హాక్ కమిటీ సభ్యుడు శ్రీ వై. సుబ్రహ్మణ్యం తెలియజేస్తున్నారు.

ఇంటిపన్ను పెంపుకు నిరసనగా ప్రదర్శన

నెల్లూరు మున్సిపాలిటీలో ఇంటిపన్నులను విపరీతంగా పెంచినందుకు నిరసనగా సింహపురి టాక్స్ పేయర్స్ అసోసియేషన్ సభ్యులు 28 తేది సాయంత్రం టౌనులో ప్రదర్శనలు జరిపారు. డాక్టర్ మధుసూదనశాస్త్రి, శ్రీ [illegible], శ్రీ అనంతరామయ్య ఈ ప్రదర్శనలకు నాయకత్వం వహించారు.

నవోదయ యూత్ అసోసియేషన్

ప్రజాసమస్యల పరిష్కారంకోసం నవోదయ యూత్ అసోసియేషన్ అనే స్వచ్ఛంద సేవాసంస్థను స్థాపించామని, తమ సంస్థకు ఏ రాజకీయ పార్టీతోనూ ప్రమేయంలేదని ఈ సంస్థ అధ్యక్షుడు శ్రీ ఎస్. కె. భాషా తెలియజేస్తున్నారు. ఇందులోభాగంగా ఈ వేసవిలో నవాబ్‌పేట సెంటర్‌లో చలివేంద్రాలు కూడా నిర్వహిస్తారట. నవోదయ యూత్ అసోసియేషనుకు అధ్యక్షుడుగా ఎస్. కె భాషా, గౌరవ అధ్యక్షుడుగా పి. [illegible], కన్వీనర్‌గా పి. నరసింహులు, ఉపాధ్యక్షుడుగా ఎస్. కె. [illegible], ప్రధాన కార్యదర్శిగా వి. [illegible], కోశాధికారిగా ఎం. డి. రఫీ ఎంపికైనారట.

అశ్లీల వాల్ పోస్టర్ల కాల్చివేత

ప్రజాతంత్ర విద్యార్థిసంస్థకు చెందిన సుమారు 30 మంది విద్యార్థులు [illegible] అసభ్యకరంగా చూపే అశ్లీల సినిమా వాల్ పోస్టర్లను ఇటీవల వి. ఆర్. కాలేజి సెంటర్‌లో తగులబెట్టారు. లాభాలు ఆర్జించడంకోసం అశ్లీల సినిమాలను ప్రదర్శించి స్త్రీని అవమానపరచవద్దని, యువతీ యువకులను తప్పుదారిన పడనీయొద్దని [illegible] ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ జిల్లా కార్యదర్శి శ్రీ వి. [illegible] సినిమావాళ్ళ [illegible] కోరారు. ఇటువంటి సినిమాలు, వాల్‌పోస్టర్లను ప్రదర్శించేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఇసుకధర తగ్గించాలి

[illegible] గతంలో ట్రాక్టరు [illegible] 5 రూపాయలుగా వుండేది. దానిని [illegible] 10 రూపాయలకు పెంచారు. [illegible]

హెగ్డేవార్ శతజయంతి

డాక్టర్ హెగ్డేవార్ శతజయంతి ఉత్సవాలు 28 తేది సాయంత్రం కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఆవరణంలో ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాల్లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కార్యకర్తలు సుమారు [illegible] మందికిపైగా పాల్గొన్నారు. డాక్టర్ సుబ్రహ్మణ్యశాస్త్రి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘంను గురించి వివరించారు. [illegible] శ్రీ సూర్యనారాయణరావు ఆర్. ఎస్. ఎస్. నిర్మాత డాక్టర్ హెగ్డేవార్ జీవిత విశేషాలను, వారు సమాజానికి చేసిన సేవను గూర్చి సుదీర్ఘోపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వై. [illegible], శ్రీ [illegible] రెడ్డి వేణుగోపాలరెడ్డి, శ్రీ [illegible] సుబ్రహ్మణ్యశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

గ్రంథావిష్కరణసభ

సాహిత్యపరిషత్తు [illegible] 16 తేది సాయంత్రం శ్రీ [illegible] పద్మావతమ్మ మహిళా గ్రంథాలయంలో "శ్రీకృష్ణశతకము" గ్రంథావిష్కరణ సభజరిగింది. సభను [illegible] శ్రీ [illegible] కాశీనరావు అధ్యక్షించారు. శ్రీ దుగ్గిరెడ్డి వేంకటరమణయ్య, డాక్టర్ ఎ. కమలాకర సాయి రచించిన శ్రీకృష్ణశతకాన్ని ఆవిష్కరించారు. ఇందుకూరుపేట శ్రీకృష్ణమందిర నిర్మాతలు శ్రీ తెంబెం నారాయణరావు, శ్రీ పురుషోత్తమరావు గ్రంథకర్త శ్రీ కమలాకర సాయిని సత్కరించారు. శ్రీ కమలాకరసాయి, శ్రీ దుగ్గిరెడ్డి వేంకటరమణయ్య తదితరులు ప్రసంగించారు.

చైతన్య యువత ప్రదర్శన

పేదవానికి ఇళ్ళస్థలాలు ఇవ్వాలని, ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న వారిపై తగినచర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ ఇటీవల చైతన్య యువత నాయకత్వంలో టౌనులో ప్రదర్శన జరిగింది. సుమారు రెండు వేలమందికిపైగా పాల్గొన్న ఈ ప్రదర్శనలో అధిక సంఖ్యలో మహిళలుకూడా వున్నారు.

పినాకినీతీరం

(2 పేజీ తరువాయి)

(1988 సెప్టెంబరు) ఏ. సి. వర్ధంతిని పునరుద్ధరించారు. దేదీప్యమానంగా జరిపారు. ఫలితం ఐదునెల్లలోనే కనపడింది. ఆశలు వదలుకున్న మంత్రిత్వం వెతుక్కుంటూ వారింటికే వచ్చింది. రామనారాయణరెడ్డి అమాత్యశేఖరులయ్యారు!

దీన్నిబట్టి గిలి నిజమైనప్లైగదా! దాని మీద వారికి గురి పెర్పడినట్లుగదా! ఇక [illegible], [illegible] ఆ నమ్మకం [illegible] వుండదా! అది కేవలం మూఢనమ్మకమని వారిని నమ్మించడం బ్రహ్మదేవుని తరమైనా అవుతుందా! మొన్న రామనారాయణరెడ్డి మంత్రి అయినరోజు [illegible] వుండింది; ఏ. సి. విగ్రహం పరిపూర్ణంగా పుష్పాలంకృతమైపోయింది; తంపాగాలో వున్న [illegible] రామారావుగారి [illegible] కట్టిన [illegible] అక్కడే వెలసింది. ఇటీవల ఎవ్వరూ లేని మార్పు అది! మంత్రిత్వం ఆయన [illegible], ఆయనదయ అనే వారి అభిప్రాయానికి సంకేతాలు ఇవే కావా! మంత్రిత్వం పదిమాసాలదే అయినా ఇక ఏ. సి. వర్ధంతి మాత్రం విధిగా జరుగుతుంది! భవిష్యత్తు సంగతి ఎట్లున్నా, రెండవ అభిప్రాయం, రెండవ మాటకు లేకుండా, ఈ పదిమాసాలు తాము [illegible] నిరాఘాటంగా సాగుతుంది!

మూఢ విశ్వాసాలుకూడా ఒక్కొక్కసారి ఈ విధంగా నిజమవుతుంటాయి. అందువల్లనే అవి చిరంజీవులుగా వుంటున్నాయి!

— [illegible]

సందోహం

మహాశివరాత్రి

6 తేది సోమవారం మహాశివరాత్రి

మార్చి తిథులు

మాఘమాసం

4 శని ఏకాదశి ఉ. 7-35 గం. వ.
తరువాత ద్వాదశి పూర్తి
5 ఆది త్రయోదశి రా. 4-45 గం. వ.
6 సోమ చతుర్దశి రా. 2-40 గం. వ.
7 మంగళ అమావాస్య రా. 12-20 గం. వ.

ఫాల్గుణమాసం

8 బుధ పాడ్యమి రా. 9-54 గం. వ.
9 గురు విదియ రా. 7-30 గం. వ.
10 శుక్ర తదియ సా. 5-08 గం. వ.

-స్వయంపాకుల శ్రీనివాసులు ఎం.ఏ.

• శ్రద్ధాంజలి •

మా ఆత్మీయుడు, మార్గదర్శి

గణపం రాఘవరెడ్డిగారు

అకస్మాత్తుగా మమ్ము దుఃఖసాగరమున ముంచి దివికేగినారు. వారి ఆత్మకు చిరశాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

శ్రీనివాసమహల్
శ్రీనివాస నీమ్ ఆయిల్ మిల్
శ్రీనివాస రైస్‌మిల్
[illegible]

ప్రమాదాల్లో సినీజీవులు

కొత్త సంవత్సరం ఆరంభం చిత్ర పరిశ్రమలో అంతా [illegible] "[illegible] దొంగ" షూటింగ్ సందర్భంలో [illegible] పెద్ద ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. [illegible] కె. రాఘవేంద్ర ప్రసాద్ అకస్మికంగా [illegible] వస్తున్న [illegible] రక్షించక పోతే, ఆమెగతి ఏమయ్యేదో!

[illegible] కరెంటు [illegible] ప్రమాదానికి గురయ్యి, [illegible] గాయాలతో బయటపడేసరికి [illegible].

"[illegible]" షూటింగ్ సమయంలో 15 అడుగుల ఎత్తుకు లేపిన సూపర్‌కాపి [illegible] క్రేన్ వస్తు తప్పడంతో అకస్మాత్తుగా నేలకూలింది. అప్పుడు దానిలోవున్న రాజేంద్రప్రసాద్, సూర్య ప్రకాశ్‌లు అపస్మారకస్థితిలో విజయా హాస్పిటల్‌లో చేర్చబడ్డారు. [illegible] రాజేంద్రప్రసాద్ కోలుకోగలిగారే కాని, సూర్యప్రకాశ్ [illegible] ఇంకా లేచి నడిచే స్థితిలోలేరు. [illegible] విశ్రాంతి తీసుకోవాలని సర్జన్లు సలహా ఇచ్చారు. ఇందువల్ల సూర్యప్రకాశ్‌తో చిత్రాలు తీస్తున్న పలువురు నిర్మాతలు [illegible] పడ్డారు.

"దివ్యసుల్తాన్" టి. వి. సీరియల్ షూటింగులో [illegible] మైసూరు ప్రీమియర్ స్టూడియో అగ్నికి ఆహుతికాగా యూనిట్ సభ్యులు [illegible] అక్కడికక్కడే [illegible].

నాగార్జున నటించే చిత్రం "శివ"

[illegible] చిత్రానికి ఏదో ఒక టైటిల్ ఉండాలి.

మద్రాసు
సినిమా
వార్తలు

ఆకర్షణీయమైన పేరు పెట్టడానికి ఆలోచించాలి: అందుకు వ్యవధి ఉండదు. అందుకే పనిచిత్రాల పేర్లుకూడా ఇలా [illegible]. అన్నపూర్ణ స్టూడియోస్ అండ్ ఎస్.ఎస్. క్రియేషన్స్‌వారి చిత్రంపేరు "శివ". ఇందులో నాగార్జున, అమల, మురళీమోహన్, రఘువరన్, శుభలేఖ సుధాకర్, ప్రియ, బేబీ విజయ నటిస్తున్నారు. సంగీతం: ఇళయరాజా. కెమెరా: ఎస్. గోపాలరెడ్డి. నిర్మాతలు: వెంకట్ అక్కినేని, సురేంద్ర యార్లగడ్డ. స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: రామ్‌గోపాల్ వర్మ. ఈ చిత్రం పూర్తిగా హైదరాబాద్‌లోనే తయారవుతుంది. జూన్ 20 కి మొత్తం షూటింగు పూర్తవుతుంది.

విజయనిర్మల చిత్రం పేరు మార్పు

దర్శకురాలిగా, నటిగా ఆమెకు గొప్ప ఫాలోయింగ్ ఉందనుకుంటుంది విజయనిర్మల. అందుకే ఒకచిత్రం వెనుక మరొక చిత్రంతీసి దేశంమీదకి వదులుతూంటుంది. [illegible] రమేష్, కృష్ణ, నరేష్‌లతోతీస్తున్న చిత్రానికి "కంటే [illegible]" అని మొదట పేరు పెట్టింది. ఆ తర్వాత "సాహసమే నా ఊపిరి" గా మార్చేసింది. ముందు ఒక టైటిల్ పెట్టి, తర్వాత దాన్ని మార్చి మరొకటి పెట్టడం ఇటీవలకొందరికి మామూలైపోయింది. దీనివల్ల జరిగేదేమిటో వాళ్ళకే తెలియాలి.

రావు గోపాలరావు చిత్రం "లారీ డ్రైవర్"లో బాలకృష్ణ

కె. బి. ఆర్ట్స్‌వారి "లారీ డ్రైవర్" చిత్రంలో బాలకృష్ణ, విజయశాంతి, శరత్‌బాబు, రావుగోపాలరావు, శారద, చరణ్‌రాజ్, మోహన్‌బాబు, బ్రహ్మానందం, సుధాకర్‌తోపాటు ఒక కొత్త హీరోయిన్ వుంటుంది. సంగీతం: బప్పీలహరి, దర్శకత్వం: బి. గోపాల్; నిర్మాత: జయరామారావు. సమర్పణ: రావుగోపాలరావు. ★

రాజస్థాన్ ఎడారిలో నెల్లూరీయుల చిత్రం షూటింగ్

భాగ్యలక్ష్మి ఎంటర్‌ప్రైజెస్ పతాకంలో నెల్లూరీయులు పి. ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, పి. ఆర్. ప్రసాద్‌లు నిర్మించే 'గీతాంజలి' చిత్రంలో నాగార్జున, గిరిజ, విజయచందర్, వేలు, పి. ఎల్. నారాయణ, ప్రదీప్‌శక్తి, విజయకుమార్, షావుకారు జానకి, సుమిత్ర, డబ్బింగ్ జానకి నటిస్తున్నారు. సంగీతం: ఇళయరాజా, కెమెరా: శ్రీరాం, సమర్పణ: పి. ఎల్. [illegible]రెడ్డి. సుహాసిని భర్త మణిరత్నం ఈ చిత్ర దర్శకుడు. ఈయన "మౌనరాగం, నాయకుడు, ఘర్షణ" చిత్రాల దర్శకుడుగా తెలుగు ప్రేక్షకులకు పరిచితుడే. ఈ చిత్రానికి ఇటీవల రాజస్థాన్ ఎడారిలో షూటింగ్ జరిపారు.

నాగార్జునతో నెల్లూరీయుల చిత్రం 'విక్కీదాదా'

నాగార్జున సరసన రాధ తొలిసారిగా నటిస్తున్న చిత్రం "విక్కీదాదా". దీనిని ఎ. కోదండరామిరెడ్డి దర్శకత్వంలో [illegible] ప్రసాద్‌రెడ్డి నిర్మిస్తున్నారు. [illegible] రాధ అనే [illegible] మరో నాయిక. గొల్లపూడి మారుతీరావు, కన్నడ ప్రభాకర్, రంగనాథ్, సత్యనారాయణ, సుధాకర్, ప్రసాద్‌బాబు, బ్రహ్మానందం, వినోద్, శ్రీవిద్య, వరలక్ష్మి ఇతరపాత్రధారులు. కథ: యండమూరి వీరేంద్రనాథ్, స్క్రీన్‌ప్లే: పరుచూరి బ్రదర్స్. మాటలు గణేశ్‌పాత్రో. సంగీతం: రాజ్ కోటి. కెమెరా: సుధాకరరెడ్డి.

నెల్లూరీయుల చిత్రం "చక్రవ్యూహం"లో సుమన్

రాజీవ సినీకంబైన్స్ పతాకంలో కె. కృష్ణారెడ్డి నిర్మించే "చక్రవ్యూహం" చిత్రం మార్చి నెలాఖరునగాని, ఏప్రిల్ మొదటివారంలోగాని విడుదల అవుతుంది. ఇందులో సుమన్, అర్చన, గౌతమి, జె. వి. సోమయాజులు, రాళ్ళపల్లి, కె. కె. శర్మ, ప్రదీప్‌శక్తి, కిట్టి, పి. జె. శర్మ, మల్లాది నటిస్తున్నారు! సంభాషణలు: తనికెళ్ల భరణి. సంగీతం: ఇళయరాజా. కథ, స్క్రీన్‌ప్లే, కెమెరా, ఎడిటింగ్, డైరెక్షన్ బాలుమహేంద్ర. సమర్పణ: కె. సుబ్బారెడ్డి. ఏది తదుపరిచిత్రంలోకూడా సుమన్ హీరో. ★

దాసరి సృష్టిలో రావణబంటు

"ఏళేళ్లల్లో ఎక్కువమంది రావణాసురులే కదా! వీరికి బంటుఅంటూ ఒకడుంటే, తన యజమాని కోసం ప్రాణాలైనా అర్పిస్తాడు. వేదా-ఎదుటివారి ప్రాణాలైనా తీయవచ్చు. [illegible] అటువంటి తిరగబడడం కూడా సహజమేకదా!" అన్నారు దాసరి నారాయణరావు. ఈయన కథ స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం వహించే శ్రీ లక్ష్మి ప్రసన్న పిక్చర్స్ "రావణబంటు" లో మోహన్‌బాబు [illegible], సూర్యప్రకాశ్, కోట శ్రీనివాసరావులు రావణాసురులు. [illegible], రమ్యకృష్ణ హీరోయిన్లు. ఇంకా కళ్యాణ చక్రవర్తి, జగ్గయ్య, సత్యనారాయణ, చరణ్‌రాజ్, [illegible], వేలు, బ్రహ్మానందం, [illegible], నిర్మలమ్మ ఇతర పాత్రధారులు. సంగీతం: కె. వి. మహదేవన్.

"మనవూరి పాండవులు మళ్ళీ వచ్చారు

[illegible] "మనవూరి పాండవులు మళ్ళీ వచ్చారు" చిత్రంలో కృష్ణంరాజు హీరో. [illegible] ★

'భగవాన్'లో భానుప్రియ

జగపతి బాబు పల్టీ కొట్టడంతో గిరిబాబు దిగులుపడిపోయాడు!

జగపతి పిక్చర్స్ వి. బి. రాజేంద్రప్రసాద్ అర్థబలం, అంగబలం, సంకల్పబలం వున్న నిర్మాత. తనకొడుకు జగపతిబాబు హీరోగా 'సింహస్వప్నం' చిత్రాన్ని ఎన్నోలక్షల వ్యయంతో ఎంతో భారీగా తీశారు. ఈ చిత్రంలో కృష్ణంరాజు, జయసుధ, గొల్లపూడి మారుతీరావు వంటి హేమాహేమీలు వున్నారు. చక్రవర్తి మ్యూజిక్, వి. మధుసూదనరావు దర్శకత్వం వున్నా, విపరీతమైన పబ్లిసిటీ చేసినా జగపతిబాబును హీరోగా ప్రేక్షకులు ఆమోదించలేకపోయారు. ఇది తెలిసి తనకొడుకు బోసుబాబుతో 'ఇంద్రజిత్' చిత్రాన్ని తీస్తున్న గిరిబాబుకు బెంగెట్టుకుంది. పాపం, గిరిబాబు ఇటీవలే హార్ట్ ఎటాక్ నుంచి కోలుకున్నవ్యక్తి.

కొత్తగా రిజిష్టర్ చేయబడిన చిత్రాల పేర్లు

సత్యా ప్రొడక్షన్స్ "రంజిత్, నెం.1 దొంగ", మహర్షి కంబైన్స్ "ప్రధాని", సౌజన్య ఆర్ట్ పిక్చర్స్ "మృత్యుధ్వని", సత్యా ప్రొడక్షన్స్ "కార్తీక్, గ్యాంగ్ నెంబర్.1", దుర్గేశ్వరి ఫిలిమ్స్ "గ్రేట్ డాన్సర్", విజయవాణి ఫిలిమ్స్ డివిజన్ "గణపతి", భాగ్యలక్ష్మి పబ్లిసిటీస్ "అంజలి", ఆస్కార్ ఫిలిమ్స్ "తిరుగులేని తీర్పు" ★

ఆక్రమణల తొలగింపు

(1వ పేజీ తరువాయి)

సహజంగానే ఈ తొలగింపు పనుల్ని, ప్రతిఘటనలను దాటిపోయింది. తన అధ్వర్యంలో జరిగిన ఆక్రమణలు కాబట్టి, టీడీపీ టి. జె. పి. నాయకులు ప్రతిష్ఠా సమస్యగా తీసుకున్నారు. కాంగ్రెస్ నాయకులు శ్రీ ఆనం సంజీవరెడ్డి, శ్రీ జె. రెడ్డి ... తేదీ కరయూ ఆ స్థలం సందర్శించారు. ఆక్రమణదారులతో మాట్లాడి, తిరిగి రాబోయే సమయంలో నెల్లూరు డి. ఎస్. పి. శ్రీ వేణుగోపాలరావు వీరి ఎదుటే తొందరపడి దురుసుగామాట్లాడటం వల్ల, ఇద్దరూ అక్కడే పోట్లాడుకుని తెప్పించుకుని ఏ జిల్లా పెరకడానికిలేదని వెంటపడ్డారు. సత్యాగ్రహానికి పూనుకున్నారు. పాపం డి. ఎస్. పి. తన తొందరపాటుకు తత్తరపడి, సంజీవరెడ్డి గారు తనను కదిగిపారేసినా సహించి ప్రశాంతత తప్పకున్న వ్యక్తి, పరిస్థితి చేయి దాటిపోయింది. ఆ సమయానికి ఆయన సమ్మతకు రాకుండా ఉండివుంటే కాంగ్రెస్ వారలు అంత తీవ్రమైన ప్రతిఘటనకు పూనుకునేవారేకాదన్నది వాస్తవం.

అయితే ఏ రాజకీయ పార్టీ అయినా, ఇటువంటి ఆక్రమణలను ప్రోత్సహించడం సమంజసమా అన్నవిషయం ఆత్మపరిశీలన చేసుకోవాలి! వేదాయపాళెంలాటి దగ్గమిట్ట విస్తరణ ప్రాంతాలలో రాజకీయపార్టీల పుణ్యమాఅని పంచరాతి ఎకరాల ప్రభుత్వ భూమి దురాక్రమణలకు గురైంది. మార్క్సిస్టుపార్టీ పేరుచెప్పుకొని, ఎర్రజెండాలు పట్టుకొని, కొందరు నాయకులు తయారై రౌడీయిజంతో లక్షలకు లక్షలు సంపాదించారు.

పరిసుంది రౌడీలు ప్రవేశించేవారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించడం, నాలుగు ఆకులుకప్పి, ఇళ్లువేసినట్లు నటించడం, పదివేలు, పదిహేనువేలరేట్లతో అమ్మిపారేయడం కొందరికి వృత్తిఅయిపోయింది. ఎప్పుడో స్థలంసంపాదించుకొని ఇప్పటిల్లు కుడే స్తోమతలేక ఖాళీగా పెట్టుకున్న సన్నగాళ్ళింటరో ఈ భూబకాసురుల దురాక్రమణలకు బలైపోయారు. తమ స్వంత స్థలం ఖాళీచేయించుకోవడానికి పార్టీనాయకులనుకునే రౌడీలకు వేలకువేలు ముడుపు చెల్లించిన అమాయకులు ఎందరున్నారో లెక్కలేదు. దాదాపు పదేళ్ల నుంచి కొందరు సి.పి.ఎం. కార్యకర్తలకు, ఒకరిద్దరు న్యాయవాదులకు, సర్వేయర్లు, ఇతరరెవిన్యూఉద్యోగులకు ఇదొకవృత్తిగా వ్యాపకంగా మారిపోయింది. జాయింట్ కలెక్టర్ శ్రీమతి ప్రీతిసుదాన్. ఇటువంటి భూబకాసురుల పేర్లు తనకు రహస్యంగా చెప్పమని కోరారు; అందుకు రహస్యమేమీ అవసరంలేదు. ఆటో పోలీస్‌స్టేషన్‌లోని ఏకానిస్టేబిల్‌ను పిల్చి అడిగినా, అక్కడి పిర్యాదు పత్రాలు ఒకసారి పరిశీలించినా మొత్తం కథ బయటపడిపోతుంది.

ఆక్రమణల దుర్మార్గం దశాబ్దిలో అధికారుల చిప్పిదంతూడాపుంది. ఎప్పుడో ఒక్కకోసారి అక్రమణం తొలగింపుపేర హడావుడిచేయడం, ఆ తర్వాత దానిసంగతి మర్చిపోవడం అధికార్లకు అలవాటు. ఫలితంగా పీకేసిన ఇళ్ళే తిరిగి వెలుస్తున్నాయి. రెవెన్యూ అధికారులు అక్రమణలుపోను మిగిలిన స్థలాలు ఇంకెక్కడెక్కడ వున్నాయో గుర్తించి, వాటి పరిరక్షణకు ఉద్యోగులను నియమించి, ఈ ఆక్రమణలే జరగకుండా చూడడం అవసరం! చేతులు కాలినతర్వాత ఆకులుపట్టుకోవడంకంటే, కాలకుండా చూసుకోవడం ఉత్తమంకాదా?

ఒక్కనెల్లూరులోనేకాదు. గత రెండు నెలల కాలంలో వేదాయపాళెం రైల్వే క్వార్టర్సుకు చుట్టుప్రక్కల గుంటలు, చెరువులు, ఇతర ఖాళీస్థలాలను ఒక రాజకీయ పార్టీ కార్యకర్తలు ఆక్రమించి, ఐదారువేల రేటుతో అమ్మకం జరిపించారు. నిప్పోఫ్యాక్టరీఎదురుగా అమర్త్య డాక్టర్ ప్రాంత సుపోహాత్రి ఖాళీచేయించిన స్థలాలలోనూ తిరిగి గుడిసెలు వెలిశాయి.

ఈ ఆక్రమణల తొలగింపువిషయంలో కొందరు రాజకీయవాదులు అధికారులను అనవసరంగా నిందిస్తున్నారు; ఇది విచారించదగిన విషయం. ఆక్రమణలు తొలగించవలసింది కలెక్టరుగారో, మరొకరో తమ ఇళ్ళేమీ కట్టుకోరు; ఈ స్థలంలో డేగా నారసింహారెడ్డిగారి స్మారకం నిర్మిస్తారని ఒక ఆంగ్ల దినపత్రికా విలేఖరి అభిప్రాయపడ్డారుకాని, అది వాస్తవమని మేము అనుకోము. అసలే విచ్చలవిడిగా, బరితెగింపుగా తయారైన దురాక్రమణల దుర్మార్గానికి కనీసం ఈ మాత్రం అడ్డుకట్ట అయినా పడకుంటే, టౌనులో ఖాళీస్థలాల యజమానులు రౌడీమూకల దయాదాక్షిణ్యాలపై ఆధారపడక తప్పనిపరిస్థితి ఏర్పడుతుంది. రాజకీయవాదులు స్వార్థంతో ఏ రీతిన ప్రవర్తించినా-పౌరులు, పౌరసంఘాలైనా అధికార్లకు నైతికమద్దతు అందించడం అవసరం! ★

జిల్లావార్తలు

(6వ పేజీ తరువాయి)

శ్రీ వేమారెడ్డి రామచంద్రారెడ్డి ఏసుంటాడో పైగా ఈ ఐదు గ్రామాలు పల్లి కూడు మండలంలో చేరినందువల్ల పార్టీల జలాజలాల మరీ తల్లక్రిందులై పోయి వుంటాయి.

జగదేవిపేటలో ఎలుకల నిర్మూలన

కొండుకూరుపేట మండలంలోని జగదేవిపేట గ్రామంలో ఇటీవల ఎలుకల నిర్మూలన కార్యక్రమం పంచాయతీ సర్పంచ్ శ్రీ వి. వరప్రసాదునాయుడు అధ్వర్యంలో జరిగింది. వ్యవసాయ సహాయకులు శ్రీ ఆంజనేయులునాయుడు, వ్యవసాయశాఖాధికారి శ్రీ వి. నాగరాజు పర్యవేక్షణలో 8840 ఎకరాలలో జింకు ఫాస్ఫేటు పెట్టి 90% ఎలుకలను నిర్మూలించగలిగామని గ్రామసర్పంచ్ శ్రీ వి. వరప్రసాదునాయుడుగారు తెలియజేస్తున్నారు.

టీచర్లకు గృహవసతి కల్పించాలి

గ్రామాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు గృహవసతి ఏర్పరచాలని రాష్ట్రోపాధ్యాయ సమాఖ్యజిల్లాశాఖ కార్యదర్శి శ్రీ వైకుంఠరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గ్రామాలలో టీచర్లకు ఇళ్లు దొరకక ఇబ్బందులుపడుతున్నారని, అందువల్లటౌనులోనే ఉపాధ్యాయులు నివాసంచేయవలసివస్తోందని అన్నారు. ఇందువల్ల గ్రామస్థులు అధికార్లకు ఫిర్యాదులు కూడా చేస్తున్నారని, కనుక గ్రామాలలో పనిచేసే టీచర్లకు గృహవసతి కల్పించే ఏర్పాట్లు ప్రభుత్వం వెంటనే చేపట్టాలని ఆయన అన్నారు.

ఇంజనీరు లేక ఇబ్బందులు

అల్లూరుమండల విద్యుత్ కార్యాలయంలో అసిస్టెంట్ ఇంజనీరు లేకపోవడంతో విద్యుత్ వినియోగదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవలసివస్తోంది. అల్లూరు మండలంలోని 12 గ్రామాలకు ఈ విద్యుత్ సబ్‌స్టేషన్‌ద్వారా విద్యుత్ సరఫరా అవుతున్నది. ఈ సబ్‌స్టేషన్‌లో పనిచేసే అసిస్టెంట్ ఇంజనీరును మూడు మాసాల క్రిందట వింజమూరు సబ్‌స్టేషన్‌కు మార్పు జరిగింది. అల్లూరు సబ్‌స్టేషన్‌కు కొత్త ఎ.ఇ.ను నియమించకుండా వీరినే ఇన్‌చార్జిగా నియమించడం జరిగింది. అందువల్ల ఎ.ఇ. గారు వారానికి ఒక్కరోజుమాత్రమే అల్లూరుకు వస్తున్నారు. ఎ.ఇ. గారు వారంలో ఎక్కువ రోజులు అల్లూరులో లేకపోవడంవల్ల ఏపనీ జరగక వినియోగదారులు అవస్థలు పడుతున్నారు. స్వల్పమైన రిపేర్లుకూడా చేసే నాథుడు లేకపోవడంతో రైతుల పరిస్థితి దయనీయంగావుంది. జిల్లా విద్యుత్‌శాఖాధికారులు అల్లూరుకు అసిస్టెంటు ఇంజనీరును నియమించి పరిస్థితి చక్కదిద్దాలి.

పొట్టేపాళెం శివాలయం

నెల్లూరు మండలం పొట్టేపాళెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శివాలయంలో 6 తేది మహాశివరాత్రి సందర్భంగా వైభవంగా ఉత్సవాలు జరుగుతాయి. ఈ దేవాలయానికి కల్లూరుపల్లి వాసి శ్రీ కొండ్లపూడి ముద్దుకృష్ణారెడ్డి భార్య శేషమ్మ వెండి శఠగోపం చేయించి విరాళంగా ఇచ్చిందట.

వెంకటగిరి మరణం

వెంకటగిరి - వెంకటేశ్వర ప్రింటింగ్ ప్రెస్ యజమాని, సౌమ్యుడు, విశ్వాసపాత్రుడు శ్రీ కోనా శంకరదాస్ 18 తేది కాలధర్మం చెందారు. ఆయన కొంతకాలం జమీందారైతులోకూడా పని చేశారు. ఆయనకు ముగ్గురు కుమారులున్నారు.

శంకరదాస్ కుటుంబానికి మా సానుభూతి. ★

•• ఉత్తర క్రియలు

మా తల్లి **నార్ల నరసమ్మగారు**

'89 ఫిబ్రవరి 20 తేది రాత్రి 11-30 గంః కు స్వర్గస్థురాలైనారు.

వారి కర్మక్రతువులు

8-3-89 తేది బుధవారం నెల్లూరు, బాలాజీనగర్

పులింనగర్ లోని మా ఇంటినందు జరుగును.

కావున బంధుమిత్రులు తెలియగోరుతాము.

కుమారులు : నార్ల నాగేశ్వరరావు, నాగయ్య, వెంకటేశ్వర్లు, సుబ్బరాయుడు, బాలయ్య

కోడళ్ళు : నార్ల కోటేశ్వరమ్మ, కామాక్షమ్మ, యశోదమ్మ, ఆదెమ్మ, రాఘవమ్మ

కుమార్తెలు : నారిశెట్టి నాగమ్మ, తోట చెంచమ్మ. అల్లుళ్లు : లక్ష్మయ్య, తోట రాధయ్య

మనవళ్ళు : నార్ల రమణయ్య, శేషు, నాగరాజు, సుబ్రహ్మణ్యం, ప్రకాష్, నాగయ్య, సురేంద్ర, మల్లికార్జున, సుబ్బారావు, గాంధి, రాంబాబు, కాయిరుమార్, నాగేశ్వరరావు, వెంకటాద్రి, రమేష్‌బాబు, టి. మల్లికార్జున.

మనవరాళ్ళు: నార్ల వరలక్ష్మి, నాగలక్ష్మి, ఆదిలక్ష్మి, రాజ్యలక్ష్మి, సుబ్బలక్ష్మి, రాజేశ్వరి, జ్యోతి, పద్మావతి, శ్యామల, వెంకట శేషమ్మ, నాగమణి, సుజాత, అనూరాధ, శ్రీలత, టి. సులోచన. టి. స్వర్ణ, టి. భవాని.

ముదిమనవళ్ళు : శ్రీకాంత్, సుమజ, చైతన్య, వంశి.

ముదిమనవరాళ్ళు : సుచరిత, స్వప్న.

కథలో వస లేకపోయినా కథనంతో ఆకర్షింపజేసే

సింహాస్వప్నం

[illegible]

చిత్ర సమీక్ష

గిద్దలూరు గోపాలరావు

[illegible]

టౌన్ బస్సులు

(4వ పేజి తరువాయి)

[illegible]

కావలి సబ్ కోర్టు

E. P. No. 31/88

O. S. No. 55/83

ఆంధ్రాబ్యాంకు, కావలి -డి. హో.

Vs.

మామిళ్ళపల్లి బ్రహ్మయ్య జె డి.ఆర్.

యాలం ప్రకటన

ఈ నంబరున షెడ్యూలు దాఖలాఆస్తిని, పై కోర్టులో 18-8-89 తేది ఉ॥ 10.30 గం॥ లగాయతు బహిరంగముగా వేలం వేయబడును. పాడుకొనదలంచువారు పాడు కొనవచ్చును.

షెడ్యూలు : నెల్లూరు డి॥ [illegible], [illegible] సం॥ [illegible] లో చేరిన పెద్దపల్లి గ్రామంలోని 1వ ప్రతివాదికి హక్కు-అనుభవంగల డి. నం. 198 లో 14.78 లేక 6.912 హెక్టారు హద్దులు :

తూ) చల్లగరిడ్ల మా [illegible] య్య ప) దగ్గుమాటి కోటిరెడ్డి ఉ) [illegible] దుర్గమ్మ ద) దగ్గుమాటి కోటిరెడ్డి

డి హో. విలువ రు. 10,000/-

అమీనా విలువ రు. 12,000/-

యాలం తేది 18-8-89

-యస్.వి. సుబ్బారెడ్డి, అడ్వొకేటు. కావలి

నెల్లూరు 4వ అ॥ డి॥ ము॥ కోర్టులో

O. S. No. 690/88

పిడూరు అబ్బమ్మ -వాది

ఎదిరి

[illegible] -ప్రతివాది

నోటీసు

పై దావా 10-3-89 తేది నాటికి ప్రతివాది యొక్క నోటీసు నిమిత్తము వాయిదా వేయబడియున్నది. కనుక 10-3-89 తేది ఉ॥ 10 గంటలకు పైకోర్టు ఎదుట హాజరయి ప్రతివాది తన ఆక్షేపణలు తెలుపుకోవలయును. లేనియెడల పరోక్షమున తీర్మానము చేయుదురని తెలియజేయడమైనది.

-పిడూరు నాగేశ్వరరావు
వాది తరపు వకీలు

In the Court of the Principal District Munsiff Adoni

O. S. No. 430/88

Between:
Syndicate Bank, Adoni
Represented by its
Manager -Plaintiff

Vs.

Vadde Uligappa &
another -Defendants

To
Sri Vadde Uligappa
S/o. Thimmappa, Hindu,
Major, Stone Cutter,
Resident of Dibbanakallu
Village, Adoni Taluk.

Please take notice that the above matter is posted before the Principal Dist. Munsiff, Adoni on 27-3-89 you are first Defendant in the above suit If you fail to appear on 27-3-89 at 10AM in the person or by Advocate before this court the matter will be set Exparte and Decree will be passed.

-K. Viswanatha Reddy
Advocate for Plaintiff

In the Court of Pri. Subordinate Judge of Chittoor

S. C. No. 181/88

Between
Munemma -Plaintiff

And

S. Ramachandra Reddy -Defendant

The above case is posted to 20-3-89 for defendant's appearance. If you fail to appear on that day by 10-30 A. M. before the above said court you will be set exparte and an exparte-decree will be passed against you.

-V. Rajagopal
Advocate for Plaintiff

నెల్లూరు 1వ అ॥ డి॥ ము॥ కోర్టులో

E P, No. 14/87

O. S. No. 758/76

ఎ. పి. ఎస్. ఇ. బోర్డు -డి.హో.

Vs.

1 మందపాటి వెంకట్రామిరెడ్డి -జెడిఆర్

డిక్రీ దారీగారు మీ పైన అరెస్టుకు కోర్టు దరఖాస్తు దాఖలు చేసినందుకు, మీకు అరెస్టు నోటీసుకు, 16-3-89 తేదికి వాయిదా వేశినారు. ఆక్షేపణవున్న ఎడల పై తేది 10 గంటకు హాజరై తెల్పుకోవలయును. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

-పి. వి. రమణారెడ్డి, డి. హో. అడ్వకేటు

సత్తుపల్లి డి॥ ము॥ కోర్టులో

O. S. No. 331/87.

నాగార్జున గ్రామీణబ్యాంకు
అడసర్లపాడుశాఖ -వాది

మరియు

1) ఉప్పలాం చినగోరయ్య
2) ఇనపనూరి నాగేశ్వరరావు
3) కొంజా నిమ్మనియేలు -ప్రతివాదులు

పైదావా 3వప్రతివాదియొక్క హాజరు నిమిత్తము 28-4-1989 తేదికి వాయిదా అయివున్నది. ఆరోజు ఉదయం 10.30 గంటలకు 3వ ప్రతివాది స్వయముగా గాని ప్లీడరు ద్వారాగాని పైకోర్టునందు హాజరు కావలయును లేనియెడల వాదిపరోక్షముగా తీర్మానించబడును. కావున తెలియ జేయడమైనది.

-పిహెచ్. కృష్ణప్రసాద్
వాదితరపు అడ్వొకేట్

నెల్లూరు 4వ అ॥డి॥ము॥ కోర్టులో

E. P. 211/88

O. S. 417/87

జె. వెంగయ్య -డి హో

Vs.

1) బి. కృష్ణారెడ్డి మరియు వగైరాలు జె డిలు

- యాలం ప్రకటన -

ఈ క్రింద కనుపరచిన షెడ్యూలు స్థిరాస్తిని పై కోర్టులో 3-4-89 తేదిన ఉదయం 10.30 గం॥ నుండి సా॥ 5 గం॥ వరకు బహిరంగముగా యాలం వేయబడును. పాడదలచినవారు వచ్చిపాడు కొనవచ్చును

షెడ్యూలు: నెల్లూరుజిల్లా నెల్లూరు సబ్ రిజిస్ట్రేషన్-పడారుపల్లి గ్రామము ఎస్ నం. 71/15., 71/16 మొత్తం 15 ఎకరములలో ఒకటవ జె డి ఆర్ హక్కు-అనుభవంలో వున్న 3.75 సెంట్లు వెట్టి పొలమునకు హద్దులు ; తూ) వెంకటరెడ్డి భూమి ద) ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు కాలనీ ప) సత్తార్ సాహెబ్ భూమి ఉ) వెంకురామయ్య భూమి

డి హో విలువ రూ. 20,000/.

అమీనా విలువ రూ. 1,15,000/.

-ఎం. సూర్యప్రకాశరావు, డి హో వకీలు

కప్పలు పదివేలు...

(6వ పేజీ తరువాయి)

[illegible]

ప్రజాభిప్రాయ సేకరణ

(2వ పేజీ తరువాయి)

[illegible]

జనవాణి

(3వ పేజీ తరువాయి)

లేదు. కనీసం గ్రంథాలయాల్లో పనిచేసే ఉద్యోగులకు రెండు నెల్లనుంచి జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితి నెల్లూరు జిల్లా గ్రంథాలయసంస్థకు ఏర్పడింది. ప్రభుత్వం ఇకనైనా గ్రంథాలయ సిబ్బందికి జీతాల గ్రాంటును విడుదలచేసి జీతాలు ఇవ్వవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

నెల్లూరు ఒక ఉద్యోగి.

★

జమీన్ రైతు చందా

సంవత్సరం చందా	రూ. 75-00
ఆరు నెలలకు	,, 40-00

విడిప్రతి రూ. 1-50

Edited, Printed & Published by N. Dolendra Prasad at the Zamin Ryot Press, Nellore - 524 001